@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
సోమవారం
14 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :74
పేజీలు : 12 వెల : 5/-








PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |


# ఫలితాలు కనిపించాలి!

‘బ్రిక్స్ పగ్గాలు చైనాకు.. ఇకపై ఫలితాలు చూపించాల్సిందే’

బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

దిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన

బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని



### రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

- వారి గళాన్ని వినిపిస్తున్నాం.. అందుకే బ్రిక్స్‌పై నమ్మకం
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ




గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

- భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు
- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణికంగా చూపడమేనని వ్యాఖ్య





## రేవంతన్న మాస్ లీడర్

- మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను
- వరంగల్‌లో కార్యకర్తల భేటీలో కొండా సురేఖ దంపతులు కీలక వ్యాఖ్యలు
- కొండా సురేఖను సారీ చెప్పమన్నారని, కానీ అందుకు ఆమె అంగీకరించలేదు
- కాంగ్రెస్‌లోనే ఉంటామని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యం


పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు
వినాయక చవితి శుభాకాంక్షలు



వినాయక చవితి సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.


## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

- కీలక దేశాధినేతలతో మోదీ వరుస భేటీలు
- కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు
- ఫిలిప్పీన్స్, ఉగాండా, దక్షిణాఫ్రికా, బురుండి నేతలతో కూడా భేటీలు
- వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్లోబల్ సౌత్‌పై ప్రధానంగా చర్చలు






## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

ప్రజలకు జాతీయ హిందీ దినోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్

భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ భాషలు ప్రతిబింబాలని, అవి దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వానికి అమూల్యమైన ప్రతీకలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఈ నెల 14 వ తేదీన జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. హిందీతో పాటు భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం ద్వారా మన - మిగతా3లో

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

- రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చింది
- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు
- భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు



హైదరాబాద్

ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబా ద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరి స్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం - మిగతా3లో






## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్
- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన



# సంపాదకీయం

## ఏఐతో మానవాళి ప్రాణాలకే ముప్పు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో విరివిగా వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ఇది. తక్కువ వ్యవధిలోనే వ్యవసాయం, విద్య, వైద్యంతో పాటు పారిశ్రామిక, ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఇలా అన్ని రంగాల్లోకి ప్రవేశించింది. కొన్ని కంపెనీలైతే ఏఐ సాంకేతికతను భారీ స్థాయిలో వినియోగిస్తున్నాయి. ఇక భవిష్యత్ అంతా ఏఐ ఏలుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆంథ్రోపిక్ సంస్థకు చెందిన ఇవాన్ హుబింగర్ ఆందోళనకర విషయాలు వెల్లడించారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏఐ కారణంగా సుమారు 10% మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రముఖ ఏఐ సంస్థకు చెందిన వ్యక్తి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. మరి, నిజంగానే ఏఐ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందా? ఇవాన్ వ్యాఖ్యల వెనక కారణాలు ఏంటి? ఏఐ వినియోగంపై ఎలాంటి నిబంధనలు అవసరం? వంటివి ఈ కథనంలో తెలుసుకుందాం. ఈ ప్రపంచంలో కృత్రిమ మేధ గురించి వినని వారంటూ ఉండరు. చాలా మంది ఈ సాంకేతికతపై అవగాహన పెంచుకున్నారు. పెంచుకుంటున్నారు. ఉద్యోగంతో పాటు నిత్య జీవితంలోనూ విరివిగా వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చాలా వరకు ఏఐ టూల్స్ అందుబాటులోకి వచ్చాయి. అంతర్జాతీయ కంపెనీలూ ఏఐ మోడల్స్ తయారు చేయడంపై దృష్టి సారిస్తున్నాయి. ఎప్పటికప్పుడు వాటిని అప్‌డేట్ చేస్తూ, నిత్య జీవితంలో వాటిని ఉపయోగించేలా అభివృద్ధి చేస్తున్నాయి. అందుకే, ప్రస్తుతం ఏ యాప్‌లో చూసినా ఏఐ ఫీచర్ కనిపిస్తోంది. ఇలాంటి తరుణంలో ఏఐ మనుషుల ప్రాణాలకు ముప్పుగా మారే ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తుండడం ఒకింత ఆందోళనకు గురి చేస్తోంది. ఏఐ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తీరుపై ప్రముఖ ఏఐ సంస్థ ఆంథ్రోపిక్ సంస్థకు చెందిన ఇవాన్ హుబింగర్ ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో కృత్రిమ మేధ వల్ల సుమారు 10 శాతానికిపైగా మనుషులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది అన్నది ఆయన వ్యాఖ్యాల సారాంశం. ఏఐ తనను తాను మెరుగుపరుచుకునే స్థాయికి చేరితే మాత్రం సమస్య తీవ్రత మరింతగా ఉండొచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు హుబింగర్. సాధ్యమైనంత వరకు ఆంథ్రోపిక్ దీనిని ఎదుర్కొనేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ఏఐ అభివృద్ధికి తగ్గట్లుగా అదే స్థాయిలో భద్రతాపరమైన చర్యలు కొనసాగడం లేదన్నదే ప్రధాన ఆందోళన. ప్రస్తుతం ఆయన ఆంథ్రోపిక్ సంస్థలో ఉత్తమ భద్రతా పరిశోధకులుగా ఉన్నారు. అలాంటి వ్యక్తి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనేక అనుమానాలకు తావిస్తోంది. ఐతే, ప్రస్తుతానికి ఈ ముప్పు తక్కువగానే ఉందని ఆయన తెలిపారు. కానీ, భవిష్యత్‌లో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయనే విషయాన్ని మాత్రం స్పష్టం చేశారు. ఓపెన్ ఏఐ ప్రధాన శాస్త్రవేత్త జాకబ్ పచోచ్కి కూడా ఈ తరహా విషయాలనే వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ టెక్నాలజీపై ఆందోళన వ్యక్తం చేశారు. మానవుల చేతుల్లోనే ఏఐ నియంత్రణ ఉండాలని స్పష్టం చేశారు. సమస్య తీవ్రరూపం దాల్చకముందే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నది ఆయన వెల్లడించిన మరో అభిప్రాయం. వీళ్లిద్దరు మాత్రమే కాదు, కృత్రిమ మేధ పురోగతిపై ఈ తరహా వ్యాఖ్యలు చేసిన ప్రముఖులు లెక్కకుమిక్కిలి ఉన్నారు. ఏఐ వినియోగంపై సానుకూలతల గురించి ప్రస్తావిస్తూనే, ప్రతికూల అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాస్తవంగా చెప్పాలంటే ఏఐ వినియోగం ఊహించిన దాని కంటే ఎక్కువగా ఉంది. మనకు తెలిసినంత వరకు చాట్‌జీపీటీ, గూగుల్ జెమినై, క్లాడ్, మెటా ఏఐ, గ్రోక్, పర్ ప్లెక్సిటీ, డీప్ సీక్ వంటి మోడల్స్ వినియోగిస్తున్నాం. కానీ, సాంకేతిక వినియోగం పెరుగుతున్న కొద్ది రోజుకో రకం ఏఐ చాట్‌బాట్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. అవసరాలకు తగ్గట్టుగా వాటిని అప్‌డేట్ చేస్తున్నారు. సరిగ్గా ఈ విషయమే సమస్యకు కారణం అవుతుందనేది ఏఐ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్న విషయం. ఏఐ వ్యవస్థలు వాటంతట అవే పనులు చేసే సామర్థ్యం పెరగడమే ఆందోళనలకు కారణం. అలాగే, దీని ద్వారా హ్యాకింగ్, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సులభం అవుతాయనే అనుమానాలూ ఉన్నాయి. తగిన నియంత్రణ లేకపోతే భవిష్యత్తులో ఏఐని అదుపు చేయడం కష్టమవుతుండొచ్చు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఏఐ చాట్‌బాట్‌లు ఎంత వేగంగా పని చేస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. ఏదైనా విషయాన్ని అడిగితే దానికి సంబంధించిన సమాచారాన్ని క్షణాల వ్యవధిలో అందిస్తున్నాయి. పెద్ద ప్రాజెక్టులనూ తక్కువ సమయంలోనే పూర్తి చేస్తున్నాయి. ఐతే, భవిష్యత్‌లో వాటంతట అవే వినియోగదారుల అవసరాలు తెలుసుకుని, అవే ప్రశ్నలు వేసుకుని, అవే సమాధానాలు ఇస్తాయి. అంటే ఓ వ్యక్తి ఒక విషయం చెబితే చాలు ఆలోచనకు తగ్గట్టుగా పూర్తి సమాచారాన్ని అందిస్తాయి. ఇంకో ప్రశ్న వేయడానికి ఆస్కారం లేకుండా మొత్తం చెప్పేస్తాయి. ఇటీవల అందుబాటులోకి వచ్చిన జీపీటీ–6 ఆస్ట్రా అలాంటిదే. దీన్ని ఆర్టిఫిషియల్ జెనరల్ ఇంటెలిజెన్స్– అని నిపుణులు చెబుతున్నారు. ఇది. ఏఐ మాదిరిగా వేగంగా చేయడంతో పాటు మన తరపున అదే ఆలోచిస్తుంది. కావాల్సిన అంశాలను నేర్చుకుంటుంది. సమస్యలను పరిష్కరించి, అవసరమైన పనులను స్వతహాగా చేయడంతోపాటు సొంతగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఫలితంగా మనుషుల ఆలోచనా శక్తి, సృజనాత్మకత తగ్గిపోయే ప్రమాదం ఉందని సాంకేతిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు ఏఐ మోడల్స్ వినియోగించేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పలు గణాంకాల ప్రకారం దాదాపు 1 బిలియన్ వరకు రెగ్యులర్‌గా ఏఐ చాట్‌బాట్‌లు వినియోగి స్తున్నారు. కొందరైతే తమ అవసరాలతో పాటు ఉద్యోగ పనులకు రెండు మూడు చాట్‌బాట్‌లు ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు సంస్థలు సొంతగా ఏఐ చాట్‌బాట్‌లు తయారు చేసుకునే ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నాయి. సుమారు 10 సంస్థల్లో 9 సంస్థలు కనీసం ఒక బిజినెస్ ఫంక్షన్‌లో కృత్రిమ మేధను క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్నాయని మెకాన్సీ 2026 గ్లోబల్ ఏఐ సర్వే వెల్లడించింది. దీన్ని బట్టి ఏఐ వినియోగం ముమ్మందు ఏ స్థాయిలో ఉండనుందనేది అర్థం చేసుకోవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇంతటి ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో దానిని నియంత్రించాల్సిన అవసరం ఉందని సాంకేతిక నిపుణులు సూచిస్తున్నారు. అందుకోసం ప్రపంచ దేశాలు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలి. ఏఐ వినియోగం, అందించే సమాచారం, భద్రతా వ్యవస్థ వంటి విషయాలపై కఠిన నిబంధనలు రూపొందించాలి. చాట్‌బాట్‌ల వినియోగం మనుషులు అవసరాల మేరకు పరిమిత స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఏఐ సంస్థలు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలి. అప్పుడే సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. అందులో భాగంగానే ఇటీవల అమెరికాలో 1,300 మంది ఏఐ రంగ నిపుణులు. ఏఐ వ్యవస్థలు సమాజానికి ముప్పుగా మారకుండా అంతర్జాతీయ స్థాయిలో భద్రతా నిబంధనలు తీసుకురావాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ ప్రయత్నానికి యూఎస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని కోరారు. ఆ లేఖపై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అగ్రశ్రేణి ఏఐ ల్యాబ్స్, ఐటీ కంపెనీలకు చెందిన పరిశోధకులు, ఇంజినీర్లు, ఉద్యోగులు సంతకం చేశారు. ఇప్పటికే ఏఐ ఆందోళనకర విషయంగా మారింది. ఉద్యోగాల కోతలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను భయపెడుతున్నాయి. ట్రూఅప్ సంస్థ ప్రకారం 2025 మొత్తంమీద 2,45,000కు పైగా టెక్ ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. 2026లో ఇప్పటివరకు ఏకంగా 1,75,000కు పైగా టెక్ ఉద్యోగాలు కోతకు గురయ్యాయి. ఇంకా నాలుగు నెలల సమయం ఉంది. ఆంతలోనే ఈ స్థాయిలో ఉద్యోగాల కోత ఉండటం పట్ల టెక్ రంగంలోని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనాను ఉదాహరణగా తీసుకుంటే అక్కడ ఏఐ ద్వారా మిషన్లు ఆటోమేషన్ వ్యవస్థలో నడుస్తున్నాయి. మనుషులు అవసరం పూర్తిగా తగ్గిపోయింది. నిపుణులు తప్ప సాధారణ వ్యక్తులకు ఉద్యోగాలు లభించడం కష్టంగా మారింది. ముమ్మందు ప్రపంచవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితులు రాను న్నాయి. ఈ తరుణంలో ఏఐ వ్యవస్థలను నియంత్రిచేలా అంతర్జాతీయ సంస్థలు చర్యలు తీసుకోవాల్సిన అవవరం ఉందని సాంకేతిక రంగ నిపుణులు సూచిస్తున్నారు.

# వానాకాలంలోనూ ఇవేం ఎండలు



మరో 20రోజుల్లో వర్షాకాలం ముగియనుంది. అయినా ఒకటీ రెండు సార్లు కురవడం తప్ప వానల జాడే లేదు. పైగా వేసవిని తలపిస్తూ ఎండలు మండిపోతున్నాయి. ఉదయం, రాత్రి తేడా లేకుండా ఒకటే ఉక్కపోత. బెంగళూరులో అయితే సెప్టెంబర్ ఉష్ణోగ్రతలు 75ఏళ్ల రికార్డుకు చేరువయ్యాయి. ఇదీ దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం వాతావరణ పరిస్థితి. ఎల్‌నినో ప్రభావం ఈసారి తీవ్రంగానే ఉంటుందన్న శాస్త్రవేత్తల హెచ్చరికలు నిజమై ప్రకృతిలో అనూహ్య మార్పులు కొనసాగుతున్నాయి. మరి వాతావరణం ఇలాగే కొనసాగితే పరిస్థితి ఏమిటి. దెబ్బతిన్న వ్యవసాయం, కొనసాగుతున్న నీటి కొరతకు ప్రత్యామ్నాయం ఏమిటి. అసలు పరిస్థితులు కుదుటపడతాయా.

అన్ని రాష్ట్రాల్లోనూ అధిక వేడి : మనిషి మనుగడను నిర్ణయించేది ప్రకృతి. అది బాగుంటేనే మనుషులూ బాగా ఉంటారు. కాని గత కొంత కాలంగా ప్రపంచవ్యాప్తంగా ప్రకృతిలో అనూహ్య మార్పులు సంభవిస్తున్నాయి. కాలాలు సహజత్వం కోల్పోతున్నాయి. తుపాన్లు, కరవులు, అధిక ఎండలు, అధిక చలి, క్లౌడ్ బరస్ట్‌లు సాధారణ విషయంగా మారిపోయాయి. భారత్ కూడా అందుకు అతీతం కాదు అన్నట్లు ఉంది ప్రస్తుతం పరిస్థితి. వర్షాకాలం ప్రారంభమై 3నెలలు దాటినా వానలు అంతంతమాత్రంగానే కురుస్తున్నాయి. ఉత్తర భారతంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలో ఒక్కటంటే ఒక్కటి కూడా గట్టి వర్షమే కురవలేదు. పైగా అనేక ప్రాంతాల్లో వేసవిని తలపిస్తూ ఎండలు మండిపోతున్నాయి. ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. మే మాసం చివరి నాటికి ముగియాల్సిన వేసవికాలం ఇంకా అలాగే కొనసాగుతుందా అన్నట్లు ఎండలు చుర్రుమనిస్తు న్నాయి. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే సాధారణంగా సెప్టెంబర్‌లో పగటి ఉష్ణోగ్రతలు 31డిగ్రీల నుంచి 34డిగ్రీల మధ్య ఉంటాయి. కానీ కొన్ని ప్రాంతాల్లో 39డిగ్రీల వరకు నమోదవుతూ ఉండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. దేశంలో ప్రస్తుతం ఎండలు ఎంతలా మండిపోతున్నాయో అని చెప్పడానికి కర్ణాటక రాజధాని బెంగళూరు ఉదాహరణ. ఇక్కడ సెప్టెంబర్ ఉష్ణోగ్రతలు దశాబ్దాల నాటి రికార్డులకు చేరువవుతున్నాయి. బెంగళూరులో సెప్టెంబర్ 6న 32.2డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా, ఆ మరుసటి రోజు 31.9డిగ్రీలు నమోదైంది. బెంగళూరులో సెప్టెంబర్‌లో అత్యధిక ఉష్ణోగ్రత 1951లో నమోదైంది. ఆ నెల సెప్టెంబర్ 16న 33.3డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. అంటే 75ఏళ్ల రికార్డుకు చేరువైనట్లు లెక్క. రాబోయే కొన్ని రోజులు కూడా బెంగళూరులో ఇదే తరహా వేడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఒక్క బెంగళూరు అనే కాదు కర్ణాటక అనేక ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

### వర్షాకాలంలోనూ వేసవి ఉష్ణోగ్రతలు నమోదు

సెప్టెంబర్‌లో నమోదవుతున్న అసాధారణ ఉష్ణోగ్రతలకు తెలుగు రాష్ట్రాలు కూడా అతీతం కాదు. మంగళవారం హైద రాబాద్‌లో 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాధారణంగా హైదరాబాద్‌లో వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా 43–44డిగ్రీల వరకు నమోదవుతుంటాయి. కాని మంగళవారం నమోదైన ఉష్ణోగ్రతలు వేసవికి కాస్త చేరువయ్యాయి. రోడ్ల మీద నడుస్తున్న ప్రజలు ఎండ వేడికి అల్లాడితే, ఇళ్లలో ఉన్నవారు తీవ్ర ఉక్కపోతకు గురయ్యారు. ఉదయం ఎండల ప్రభావం హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి కూడా కనిపించింది. వేడి పరిస్థితుల వల్ల రాత్రి కూడా ఉక్కపోత అల్లాడించింది. సెప్టెంబర్ నెల ప్రారంభమైనపుడు హైదరాబాద్‌లో మొదట్లో వాతావరణం కాస్త మేఘావృతమై ఉండేది. కాని గత రెండు మూడు రోజుల్లోనే ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. హైదరాబాద్ ఒక్కటే కాదు తెలంగాణలోని పలు ఇతర జిల్లాల్లోనూ సెప్టెంబర్ ప్రారంభమైనప్పటి నుంచి ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. ఖమ్మం జిల్లాలో వేసవిని గుర్తు చేస్తూ 40డిగ్రీలకు చేరువయ్యాయి. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో మంగళవారం నమోదైన ఉష్ణోగ్రత 39.4డిగ్రీలు. ఖమ్మం జిల్లాలో 42 ఆటోమెటిక్ వెదర్ స్టేషన్లు ఉండగా 27 కేంద్రాల్లో మంగళవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి సాయంత్రం 4గంటల మధ్య 36డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత నాలుగు రోజులుగా ఖమ్మం జిల్లాలో ఉదయం 9గంటల నుంచే సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. తెలంగాణలోని పలు ఇతర జిల్లాల్లోనూ ఎండల పరిస్థితి ఇలాగే ఉంది.

"ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రుతుపవనాల కాలం అయినప్పటికీ, ఈ ఏడాది వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదు కాలేదు. దీనివల్ల పంటలకు తగినంత నీరు లభించక భారీ నష్టాలు వాటిల్లాయి. వచ్చే వారం వర్షాలు కురుస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నప్పటికీ అవి పంటలకు సరిపోయేంతగా ఉండే అవకాశం లేదు"బిడాక్టర్ దండ రాజిరెడ్డి, ఉపకులపతి, శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం

అధికవేడితో సతమతమోతున్న రాష్ట్ర ప్రజలు : ఎక్కువగా తీర ప్రాంతం ఉండే ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోనూ భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 37డిగ్రీలకు చేరువవుతున్నాయి. అనకాపల్లిలో సెప్టెంబర్ 7న అత్యధికంగా 37.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిత్యం రద్దీగా ఉండే పట్టణ రహదారులు మధ్యాహ్నం 12గంటల నుంచి 3గంటల వరకు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండవేడి తగ్గకపోవడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెప్టెంబర్‌లో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని స్థానికులు అంటున్నారు. ఆంధ్రప్ర దేశ్‌లోని పలు ప్రాంతాల్లో ఉక్కపోతలు అల్లాడిస్తుండగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కోతలు అధికం అయ్యాయి. ఉక్కపోత, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు చెప్పుకున్నవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. దేశంలోని అనేక ప్రాంతాల్లో సెప్టెంబర్‌లో ఎండల పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది.

సెప్టెంబర్‌లో ఈ స్థాయి ఎండలకు కారణం దేశమంతా ఆవరించిన ఎల్‌నినో ప్రభావమే. దేశంలో దీని ప్రభావం వల్ల ఈ వానాకాలంలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఉంటాయని కొన్ని నెలల క్రితమే శాస్త్రవేత్తలు హెచ్చరించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పారు. కాని వారి అంచనాలను మించి అనూహ్య వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సెప్టెంబర్‌లో వర్షాలు ఉండవని చెప్పినా తీవ్రమైన ఎండలు ఉంటాయని ఎవరూ అంచనా వేయలేదు. సెప్టెంబర్‌లో రాబోయే కొన్ని వారాల వరకు కూడా ఇదే పరిస్థితులు ఉంటాయని తాజాగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో పరిస్థితులు మెరుగుపడి కాస్త వానలు కురిసినా ఆ తర్వాత వారాల్లో వర్షాలు కురవడానికి అంతగా అవకాశం లేదని అంటున్నారు. వారి అంచనాలే నిజమైతే అది ఒకింత ఆందోళన కల్గించే అంశమే.

### ఇంకా తగ్గని ఎల్‌నీనో ప్రభావం

ఎల్‌నినోతో తీవ్రమైన ఎండలే కాదు దేశంలో ఇంకా అనేక ప్రతికూలతలు కనిపిస్తున్నాయి. వర్షాలు లేక వ్యవసాయం కుంటుపడింది. వ్యయప్రయాసలకు ఓర్చి పండించిన పంటలు వర్షాభావ పరిస్థితులతో ఎండిపోతున్నాయి. వర్షాలు లేక చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు అడుగంటిపోతున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో వ్యవసాయానికి కాదు కదా.తాగునీటికే తీవ్రమైన కొరత ఏర్పడింది. ఎల్‌నినో ప్రభావం వచ్చే ఫిబ్రవరి వరకు ఉండనున్న నేపథ్యంలో పరిస్థితులు మరింత దుర్భరంగా ఉండే అవకాశం ఉంది. నిజంగా ఇవే పరిస్థితులు సెప్టెంబర్ వరకు కొనసాగి వర్షాలు లేకుంటే మాత్రం వ్యవసాయ దిగుబడులు తగ్గి దేశంలో ఆహార భద్రతపై ప్రభావం పడుతుంది. రైతుల ఆదాయం కూడా తగ్గిపోతుంది. అది దేశ ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీసే అవకాశం ఉంది. నీటి సంక్షోభం కూడా ఏర్పడే ప్రమాదం ఉంది. కాలాలు మారుతూ తీవ్రమైన ఎండలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతినే అవకాశం ఉంది.

ఎల్‌నినో చూపిస్తున్న దుష్పరిణామాలకు ప్రత్యామ్నాయం లేదా అంటే కొంత వరకు ఉంది. ప్రకృతి మార్పులు మనుషుల చేతిలో ఉండవు. ఆ మార్పులకు అనుగుణంగా మనిషి కూడా మారిపోవడమే ప్రత్యామ్నాయం. అందుబాటులో ఉన్న నీరు, ఆహార వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి. రాబోయే రోజుల్లో పరిస్థితులు మరింత దుర్భరంగా ఉన్నాయని చెబుతున్నందున భవిష్యత్తుకు అనుగుణంగా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించడానికి ఇంతకు మించిన ప్రత్యామ్నాయాలు లేవు. అయితే మనుషులు తప్పకుండా చేయాల్సిన పని ఒకటి ఉంది. ఎల్‌నినో లాంటి వాటికి కారణం అవుతున్న ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలి. పర్యావరణ పరిరక్షణకు ఇప్పటికైనా పూనుకోవాలి. లేకుంటే ఎల్‌నినో లాంటి పరిస్థితులను మరిన్ని ఎదుర్కోవడానికి మానవాళి సిద్ధంగా ఉండాల్సిందే.

# సోమశిల, కండలేరుకు కొత్త రూపు

4 జిల్లాలకు వరప్రదాయినులు సోమశిల, కండలేరు జలాశయాలు. లక్షలాది మంది ప్రజలు, రైతులకు తాగు, సాగు నీరు అందించే జల భాండాగారాలు ఇవి. ఎంతటి కరవులోనూ నీరు ఉండడం సోమశిల ప్రత్యేకత కాగా, దక్షిణ భారతదేశంలోనే అత్యంత పొడవైన మట్టికట్టతో నిర్మితమైన జలాశయం కండలేరు. అయితే ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఈ జలాశయాల భద్రత వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రశ్నార్థకంగా మారింది. అప్రోచ్ వాల్, స్లూయిస్‌లు, గేట్లు దెబ్బతినడం, కాలువలకు పగుళ్లు ఏర్పడడం వంటి పలు సమస్యలు తిష్ఠ వేయగా వీటిని చక్కదిద్దడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల ఈ ప్రాజెక్టుల లోపాలను నిపుణుల కమిటీ పరిశీలించగా దాని నివేదిక ఆధారంగా మరమ్మతులకు ప్రభుత్వం త్వరలోనే నిధులు విడుదల చేయనుంది. ఆనకట్టలు అంటే ఆధునిక దేవాలయాలు అంటారు. లక్షలాది మంది ప్రజలు, రైతుల మనుగడకు ఆధారం కాబట్టే ఆ పేరు. అచ్చంగా అలాంటి దేవాలయాల వంటివే నెల్లూరు జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాలు. ఎందుకంటే 13 లక్షల ఎకరాలకు వీటి ద్వారా సాగునీరు అందుతుంది కాబట్టి అలాంటి ఈ జలాశయాల నిర్వహణను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా వీటి పరిస్థితి ఇప్పుడు అస్తవ్యస్తంగా మారింది. గతంలో రెండు సార్లు వచ్చిన వరదలకు జలాశయంలో గోడలు కూలిపోయాయి. అప్రోచ్ వాల్ దెబ్బతిన్నది. స్లూయిస్‌లు, గేట్లు దెబ్బతిన్నాయి.

నాలుగు జిల్లాలతో పాటు చెన్నైకి కూడా కీలకం : సోమశిల, కండలేరు జలాశయాల్లో లోపాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్యామ్‌ల వద్దకు వచ్చి పరిశీలన చేశారు. మరమ్మతులకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. లోపాల పరిశీలకు ఇటీవల విజయవాడ నుంచి నిపుణుల కమిటీ కూడా వచ్చింది. జలాశయాలను పరిశీలించి కమిటీ అనేక లోపాలను గుర్తించింది. డ్యామ్ సేఫ్టీ నిపుణులు గోపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ నిపుణులు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సోమశిల జలాశయం ఎస్?ఈ, స్థానిక ఇంజనీర్లు ఈ బృందంలో ఉన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలో మరమ్మతులకు నిధులు విడుదల చేయనుంది.

నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాలతో పాటు, చెన్నైకి ఎంతో కీలకమైన సోమశిల, కండలేరు జలాశయాల్లో పలు ఇతర లోపాలు కూడా ఉన్నాయి. గత వరదలకు సోమశిల ఆప్రాన్ దెబ్బతిన్నది. డ్యామ్ భద్రతకు ముప్పు ఏర్పడింది. కండలేరు, సోమశిల వరద నీటి కాలువలు దెబ్బతిన్నాయి. కండలేరుకు వరదనీరు తీసుకుపోయే ప్రధాన కాలువలకు పగుళ్లు వచ్చాయి. వరద కాలువలు పనులు నత్తనడక సాగుతున్నాయి. దెబ్బతిన్న గేట్లు పనులు వేగంగా చేయాల్సి ఉంది. సంవత్సరాల తరబడి వస్తున్న వరదలకు ప్రాజెక్టు వెనుక వైపు పూడిక పేరుకుపోగా దాన్ని తీయాల్సి ఉంది. ఈ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కదలిక తీసుకురావడంతో మరమ్మతులపై ఆశలు రేగుతున్నాయి.

"ఈ పరిణామ మదింపు ముఖ్య ఉద్దేశ్యం ప్రాజెక్టును మొదట నిర్మించినప్పుడు అమలులో ఉన్న ప్రమాణాలను పరిశీలించి, వాటిని ప్రస్తుత ప్రమాణాలతో పోల్చడం. ఈ ప్రమాణాలు ఎలా మారాయో మేము మూల్యాంకనం చేస్తాము. ఆనకట్ట వాటికి అనుగుణంగా ఉందో లేదో, లేదా ఏవైనా మార్పులు లేదా మెరుగుదలలు అవసరమా అని నిర్ధారిస్తాము". – గోపాల్ రెడ్డి, నిపుణుల కమిటీ ఛైర్మన్

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవడం సహా తాగు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోమశిల, కండలేరు సామర్థ్యం పెంచేందుకు ఏం చేయాలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. పనుల కోసం నిధుల కేటాయింపు పెరిగే అవకాశం ఉంది. ఈ అంశాలపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఉత్తర, దక్షిణ కాలువల పరిధిలో చివరి ఆయకట్టుకు నీరు అందించడం, హైలెవెల్ కాలువ పరిధిలో 90 వేల ఎకరాలకు సాగునీరు, రెండున్నర లక్షల మందికి తాగునీరు ఇవ్వాలనే ప్రణాళిక ఉంది. ఈ పనులు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం వదిలివేయడంతో ఇప్పుడు నిర్మాణ వ్యయం పెరిగింది. అంతే కాకుండా సమస్యల కారణంగా పెన్నా నదిలోకి ఎక్కువగా వచ్చిన వరద నీటిని సముద్రంలోకి వృథాగా వదిలివేయాల్సి వస్తోంది.

### 60 నుంచి70 టీఎంసీల నీళ్లు

రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా ఉమ్మడి నెల్లూరు. వ్యవసాయ ఆధారితమైన ఈ జిల్లాలో ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తుంది. అందుకు కారణం జిల్లాలో పుష్కలంగా సాగునీటి, తాగునీటి వనరులు ఉండటమే. కర్ణాటకలో పుట్టి కర్నూలు, కడప జిల్లాల మీదుగా వచ్చే పెన్నా నది నెల్లూరు ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేసింది. నెల్లూరు జిల్లాలో అనంతసాగరం మండలం సోమశిల వద్ద 42 ఏళ్ల కిందట జలాశయాన్ని నిర్మించారు. 78 టీఎంసీల సామర్థ్యం కల్గిన ఈ డ్యాంలో ఎంతటి కరవులో ఐనా నీరు నిల్వ ఉంటుంది.

కండలేరు జలాశయాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యంత పొడవైన మట్టికట్టతో నిర్మించారు. దీని సామర్థ్యం 66 టీఎంసీలు. సోమశిల జలాశయానికి అనుసంధానంగా కనిగిరి రిజర్వాయర్‌తో పాటు సర్వేపల్లి రిజర్వాయర్ నిర్మించారు. సోమశిల జలాశయం నీటితో జిల్లాలోని 200 లింక్ చెరువులను నింపుతారు. జలాశయం వద్ద విద్యుత్ తయారీ కేంద్రం కూడా ఉంది. సోమశిల, కండలేరు రిజర్వాయర్‌ల కింద రబీలో 8లక్షల ఎకరాలు. ఖరీఫ్‌లో 3లక్షల ఎకరాలు సహా చెరువుల కింద మరో రెండు లక్షల ఎకరాలు సాగు అవుతాయి. అంతటి కీలకమైన ఈ జలాశయాల భద్రత గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రశ్నార్థకంగా మారింది.

### లక్షలాది మందికి తాగునీటిని అందిస్తున్నరిజర్వాయర్

సోమశిల, కండలేరు రిజర్వాయర్‌లను మైదాన ప్రాంతాలకే కాకుండా మెట్ట ప్రాంతాలకు కూడా వరంగా పేర్కొంటారు. ఇవి లక్షలాది మందికి తాగునీటిని అందిస్తాయి. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు రక్షిత పథకాలకు మంచి నీటిని అందిస్తుంది. చెన్నైకి కండలేరు నుంచి 15టీఎంసీలు ఇచ్చే విధంగా ఒప్పందం ఉంది. తెలుగు గంగ ప్రాజెక్టులో అంతర్భాగంగా కండలేరును నిర్మాణం చేశారు.

లక్షలాది మందికి వరప్రసాదయని లాంటి సోమశిల, కండలేరు జలాశయాలకు కొత్త రూపు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రాజెక్టుల పరిధిలోని ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రాంతాలకు కూడా నీరు అందించే దిశగా అడుగులు పడుతూ ఉండడంతో ఆ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఆ పని చేస్తే రాబోయే కొన్ని దశాబ్దాల వరకు తమకు భరోసా ఉంటుందని అంటున్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం








- ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా సెప్టెంబర్ 13: (వార్త ప్రతినిధి)

ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. కాప్రా డివిజన్ పరిధిలోని మంజూరైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులతో ఆయా కాలనీల ప్రజలకు రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి.

ఈ సందర్భంగా చేపట్టనున్న పనుల వివరాలు:

- మనోజ్ ఎన్‌క్లేవ్ -- యు.జి.డి పనులు: రూ.18 లక్షలు
- దబా గార్డెన్స్ -- యు.జి.డి పనులు: రూ.30 లక్షలు
- గురు రాఘవేంద్ర కాలనీ -- రోడ్డు పనులు: రూ.35 లక్షలు
- పద్మారావు నగర్ కాలనీ -- రోడ్డు పనులు: రూ.30 లక్షలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. సాకెట్ రోడ్ లోని సంపూర్ణ అమృతాలయ టీ స్టాల్ ఓపెనింగ్ చేసి తానే నాయకులకు కార్యకర్తలకు టి అందించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ఎంకే బద్రుద్దీన్, ఎన్ మహేష్, వడ్లకొండ కృష్ణ గౌడ్, మరాఠా రవీందర్ రావు, శివరాజ్, ఇంద్రయ్య, బైరి భాస్కర్ గౌడ్, మచ్చ కొండల గౌడ్, ఎండి గౌస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

- స్టార్ యూత్ వారికి కరపత్రాలు అందజేసిన వాణి విజ్ఞాన కేతన్ విద్యార్థులు

చిట్యాల, సెప్టెంబర్ 13: (మీవార్త)



చిట్యాల మండలం రాంనగర్ కాలనీలోని వాణి విజ్ఞాన కేతన్ పాఠశాల చిన్నారులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మట్టి వినాయకుల ప్రత్యేకతను వివరిస్తూ, పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులను పూజించాలని కోరుతూ స్టార్ యూత్ యువకులకు అవగాహన కరపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోతాయని, చెరువులు, నదులు, కుంటలు కాలుష్యం కాకుండా కాపాడటంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని వివరించారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుల

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలు నీటిలో త్వరగా కరగవని, జల కాలుష్యానికి కారణమవుతాయని విద్యార్థులు అవగాహన కల్పించారు. వీటి వల్ల చేపలు, ఇతర జలచరాల జీవనానికి ఇబ్బందులు కలగవచ్చని, రసాయన రంగులు నీటి వనరులకు, ప్రకృతికి హాని కలిగించే అవకాశం ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మనం చేయాల్సింది మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే కొనుగోలు చేయాలి. సహజ రంగులతో అలంకరించిన విగ్రహాలను ఎంపిక చేసుకోవాలి. ప్లాస్టిక్ అలంకరణలను తగ్గించాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలి. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి వినాయకుడు ప్రకృతికి మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం హరిత గణేష్.. స్వచ్ఛమైన భవిష్యత్తు వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను పూజించాలని వాణి విజ్ఞాన కేతన్ పాఠశాల చిన్నారులు, స్టార్ యూత్ యువకులు పిలుపునిచ్చారు.

# జాతీయ లోక అదాలత్ లో 6649 కేసులు రాజీపడి పరిష్కారం

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 13, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-




జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 6649 కేసులు రాజీపడి పరిష్కారమైనట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. బిఎన్ఎస్, ఎస్ఎల్ఎల్ 462 కేసులు, సైబర్ క్రైం 71 కేసులు, ఈపెట్టి 3109, డీడీ, ఎంవి యాక్ట్ 3007 మొత్తం 6649 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా నిజామాబాదు జిల్లా కు సైబర్ క్రైమ్ , వివిధ కేసులలో రాజీ మార్గం జరిగిందన్నారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా ఉంచడంలో కృషి చేసిన అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది, కోర్టు సిబ్బందిని అభినందించారు.

క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశమని,అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ముఖ్యంగా సైబర్ బాధితులకు సత్వర న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ ఆద్వర్యంలో ఏడు కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు, ప్రతి జిల్లాలో డీ4సీ ని ఏర్పాటు చేసి డిఎస్పి స్థాయి అధికారులచే పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నిజామాబాదు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సైబర్ నేరాలలో ఈ జాతీయ మెగా లోక్-అదాలత్ నందు 71 సైబర్ క్రైమ్ కేసులలో 24,02,552 రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి పోర్టల్ నందు లాగిన్ అయి దరఖాస్తు చేయవచ్చన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

---ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 13( మన మీ వార్త):





బీరప్ప గడ్డ డివిజన్లోని కళ్యాణపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీ, ఈస్ట్ కళ్యాణపురిలో కాలనీలల అసోసియేషన్ ల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళ్యాణ్ పురి,రాఘవేందర్ నగర్ కాలనీ, ఈస్ట్ కళ్యాణపురి మరియు సాయిరాం నగర్ కాలనీల అసోసియేషన్లు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో కాలనీ సభ్యులకు మట్టి వినాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి



వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని అన్నారు.పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఈనాడు పర్యావరణాన్ని మనము కాపాడితే పర్యావరణం మన భావి తరాలను కాపాడుతుందని అన్నారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకాన్ని తగ్గించాలన్న ఒక గొప్ప సంకల్పంతో మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జిహెచ్ఎంసి ద్వారా మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా జిహెచ్ఎంసి 150 డివిజన్లో డివిజన్ కి సుమారు 5000 మట్టి విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టేదని గుర్తు చేశారు.ముఖ్యంగా యువత, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

కార్యక్రమంలో కళ్యాణ్పురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వికాస్, జిఎస్. గణేష్, మాధవి, శ్వేత, స్వప్న, ఏఎస్ఎన్ మూర్తి,శంకర్, ప్రదీప్, వారి కమిటీ సభ్యులు రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు టి జి గౌడ్ , మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాజేశం, అదేవిధంగా ఈస్ట్ కళ్యాణపురి సభ్యులు రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు ముకుంద రావు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ బాలకృష్ణ గౌడ్, శ్యామ్,అదేవిధంగా కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్, సుదర్శన్ రెడ్డి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 13, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన వినాయకుని ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని,గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని,పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ల

## 37వ డివిజన్ లో మట్టిగణపతులు పంపిణీ

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 13, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి) :-



నగరంలోని 37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టెంట్ హౌస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డితో పాటు నగర మేయర్ ఉమారాణి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మనవంతుగా కృషి చేయాలని, ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఎర్రం గంగాధర్, ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యులు బొబ్బిలి మురళీ,స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో బాధిత కుటుంబానికి రూ.2 లక్షల సీఎం సహాయనిధి చెక్కు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో ఆర్థిక సహాయం..
- బాధితుడి భార్య భవానికి చెక్కు అందజేసిన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వరరావు



రామంతపూర్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త ):



అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామంతాపూర్ డివిజన్‌కు చెందిన జితేందర్ రెడ్డి కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన ఈ సహాయానికి సంబంధించిన చెక్కును మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వరరావు బాధితుడి భార్య భవానికి అందజేశారు.జితేందర్ రెడ్డి అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయాన్ని మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహాయ సహకారాలతో సీఎం సహాయనిధి నుంచి రూ.2,00,000 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు, మాజీ కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేఎన్ చారి, సురం శంకర్, చాంద్ పాషా, శరత్, శ్రీనివాస్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, కిషోర్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్పల్లి సెప్టెంబర్ 13 (మన మీ వార్త )



ఆదివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ లు మరియు నాయకులు, బూత్ ఇన్చార్జులు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ..ఇందులో ప్రధానంగా నియోజకవర్గం లోని ఎస్.ఐ.ఆర్ ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా చాలామంది ఓట్లు కోల్పోయారని.. వారికి సరైన అవగాహన లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ నోటీసులు వచ్చిన వారికి అందుబాటులో ఉండి వారు ఏదైనా గుర్తింపు కార్డు సంబంధిత అధికారికి దగ్గరలో ఉండి పర్యవేక్షించి.. వారి ఓటు పోకుండా కాపాడాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని దిశానిద్దేశం చేశారు .... ఓటు ప్రతి పౌరుని యొక్క ప్రాథమిక హక్కుని ..ఆ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని అలాగే అవగాహన లేని వారికి తెలియచెప్పే బాధ్యత కూడా ప్రజాప్రతినిధులుగా మనం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.

## సాయిబాబా చౌదరి ఆధ్వర్యంలో బండి రమేష్ చేతుల మీదగా మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

కూకట్పల్లి సెప్టెంబర్ 13 (మన మీ వార్త )





కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ చేతుల మీదగా వినాయక మట్టి విగ్రహాలను సర్దార్ పటేల్ నగర్ భగత్ సింగ్ నగర్ వసంత నగర్ మలేషియన్ టౌన్షిప్ గోపాల్ నగర్ మరియు విశ్వాంబరి షీలా పార్క్ కాలనీ నందు వినాయక మట్టి విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది బండి రమేష్ మాట్లాడుతూ వినాయక భాద్రపద మాసంలో వినాయక చవితి సందర్భంగా ప్రతి వ్యక్తి ప్రతి పౌరుడు పర్యావరణాన్ని సంస్కృతిని కాపాడాలంటే మట్టి గణనాథుల్ని పూజించాలని తెలియజేశారు అదేవిధంగా మట్టి గణనాధులను ఇంట్లోని స్వచ్ఛమైన నీటిలో నిమజ్జనం చేసి ఆ మట్టిని మొక్కలకు వేయటం ద్వారా గా పర్యావరణహితము మరియు మొక్కలకు ఎరువు ఏర్పడుతుంది కాబట్టి పవిత్రంగా ఆ స్వామి ప్రతిమలను మంచినీటిలో నిమజ్జనం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సాయిబాబా చౌదరి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారి బాబు, మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు కాకర్ల సురేష్ చౌదరి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య,చావా శ్రీనివాసరావు ,కొదప రామారావు, కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్ చౌదరి, లెక్చరర్ గా శ్రీనివాస్, నల్లమోతు ఫణి, శేషారావు, సురేష్, గంటా భీమేశ్వరరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయక విగ్రహాలను పూజించండి పర్యావరణాన్ని రక్షించాలి

- భక్తి తో పాటు బాధ్యతను పాటించండి-రవితేజ



బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 13 (మన మీ వార్త)

వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు (ఎఫ్ టి పి) న్యూస్ తెలంగాణ స్టేట్ చీఫ్ కొచ్చర్ల రవితేజ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పిఒపి) విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలనే సందేశంతో ప్రజలకు 70 మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ, వినాయక చవితి భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ మాత్రమే కాకుండా, మన పర్యావరణాన్ని కూడా కాపాడుకునే బాధ్యతను గుర్తుచేసే సందర్భమని అన్నారు.మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, చెరువులు, నీటి వనరులు కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు."పండుగను ఘనంగా జరుపుకుందాం..అదే సమయంలో ప్రకృతిని కూడా పరిరక్షిద్దాం" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రజలు కూడా మట్టి వినాయక విగ్రహాలనుప్రోత్సహించి ,పర్యావరణహితమైన వినాయక చవితిని జరుపుకోవాలని (ఎఫ్ టి పి) న్యూస్ తెలంగాణ స్టేట్ చీఫ్ కొచ్చర్ల రవితేజ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా.. భక్తితో పాటు బాధ్యతను చాటుతూ సాగిన ఈ కార్యక్రమం స్థానికంగా ఆకట్టుకుంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినాయకుడి విగ్రహం అందజేసిన ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు



ఉప్పల్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజిత పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌లతో కలిసి ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినాయకుడి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకుడు పాలడుగు సంపత్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు..

# ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ







- ఘనంగా జరిగిన భూమిపూజ మహోత్సవం..
హాజరైన కాంగ్రెస్ నేతలు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):

ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచే ఈ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రాజితా పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొని భూమిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# మట్టి విగ్రహాలను పూజించాలి: చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

-చిలుకానగర్ చౌరస్తాలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

చిలుకానగర్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):





గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలు మట్టి విగ్రహాలను పూజించి ఆరాధించాలని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్ పరిధిలోని చిలుకానగర్ చౌరస్తాలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి రసాయనాలతో కూడిన విగ్రహాలను తయారుచేసి పూజించి వాటిని నీళ్లలో నిమజ్జనం చేయడం వలన చెరువులు, కుంటలు మరియు బావులు అన్ని కలుషితమవుతున్నాయని దీంతో నీటి కాలుష్యం భూ కాలుష్యం తీవ్రతరం అవుతుందన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడడంతోపాటు భావితరాల మంచి భవిష్యత్తును అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి, డివిజన్ ప్రెసిడెంట్ నల్లబెల్లి మహేందర్ ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మాము ,సుదుగు భాస్కర్ రెడ్డి, బి ఎం కిరణ్,రాంచర్ల బలరాం, కొంద్ర రాములు, మహేందర్ రెడ్డి, శోభ ,సురేందర్ ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు రాజ్యాధికారం పార్టీ అండగా నిలుస్తాం

- టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

భూపాలపల్లి సెప్టెంబర్ 13 (మీవార్త )



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ను జిల్లాకు చెందిన సాంస్కృతిక కళాకారులు, కోలాటం, భజన కళాకారులు పెద్ద సంఖ్యలో కలిసి తమ సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా సాంస్కృతిక కళలను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు ఇళ్ల స్థలాలు లేదా ఇళ్ల సౌకర్యం, పెన్షన్, కళాకారుల భృతి, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలోని దేవాలయాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కళా ప్రదర్శనలకు స్థానిక కళాకారులకే ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళాకారులకు ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు వారి కళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

అనంతరం కళాకారులు రవి పటేల్‌ను ఉద్దేశించి.. భవిష్యత్తులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే కళాకారుల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడతారని ప్రశ్నించారు. దీనికి రవి పటేల్ సమాధానమిస్తూ.. బహుజన రాజ్యాధికారం సాధించిన తర్వాత కళాకారుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళలు, కళాకారులు తెలంగాణ సమాజానికి గర్వకారణమని, వారి ప్రతిభను గుర్తించి వారికి తగిన గౌరవం, అవకాశాలు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కళాకారుల సమస్యలను పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లి, వారి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించేందుకు కృషి చేస్తామని రవి పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారుల రాష్ట్ర నాయకులు కుడుముల కుమార్, జాతీయ అధ్యక్షుడు వీరభద్ర స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు కుంట్ల ఉప్పలయ్య, మహిళా అధ్యక్షురాలు రజిత కీసర, జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బందెర రవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కుడుముల రామాతో పాటు జిల్లా కోలాటం, భజన కళాకారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా మట్టి గణనాథులు వితరణ :పోతగాని గోపాల్ గౌడ్

నాచారం, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):





వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.నాచారం పరిధిలోని హెచ్ఎంటి నగర్,రాఘవేంద్ర నగర్,అన్నపూర్ణ కాలనీ మరియు ఇందిరా నగర్ కాలనీలలో ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టడం జరిగింది.
ప్లాస్టిక్ నివారణపై ప్రజల్లో వస్తున్న మార్పుకు నిదర్శనంగా,మట్టి గణపతుల పంపిణీకి స్థానిక ప్రజల నుంచి విశేషమైన మరియు భారీ స్పందన లభించింది.
ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజిస్తూ, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,పోతగాని విజయలక్ష్మి,జిల్లా కార్మిక విభాగం సెల్ కో కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డి, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధమల్ల గోపి, సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి, పెంటమ్ రమేష్, సురేందర్ స్వామి, వేణుగోపాల్ రెడ్డి, చారీ,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## భక్తుల సహకారంతో శ్రీ మహంకాళి రామమందిరంలో దిగ్విజయంగా అన్నదాన కార్యక్రమం

- ఆలయ కమిటీ, భక్తుల సహకారంతో హబ్సీగూడ రామాలయంలో అన్నదానం





హబ్సిగూడ, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):
అమావాస్య సందర్భంగా శుక్రవారం హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 1లోని శ్రీ మహంకాళి రామమందిరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ, భక్తుల సహకారంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల బాబురావు పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. కేవలం ఒక్క వ్యక్తి మాత్రమే అన్నదాన కార్యక్రమం నిర్వహించలేదని, భక్తుల అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, మెంబర్లు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేసిన ఆకారపు అరుణ్ పటేల్





వెంకట్ రెడ్డి నగర్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త): పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కామాక్షిపురంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల వల్ల నీరు, పర్యావరణం కలుషితమవుతాయని పేర్కొన్నారు. భావి తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషోర్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, దినేష్, నవీన్, మల్లయ్య, బాలయ్య, అరుణ్, సాయి, రంజిత్ రెడ్డి, రఘు, భాను, చోటా రాజేష్, లింగం భాష, వెంకటేష్, విజయలక్ష్మి, సునీత, సంధ్య, ప్రవీణ, పావని, కిరణ్, మైయాకమ్మ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే శాసనసభ నడవాలంటే తెరవెనుక పెద్ద సైన్యమే పనిచేస్తుంది. 250 మంది అసెంబ్లీ సచివాలయ సిబ్బంది, మార్షల్స్, 300 మంది పోలీసులు, శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడానికి వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మంది సెక్షన్ ఆఫీసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అసెంబ్లీకి వస్తారు. వారందరికీ ఓవర్ టైం అలవెన్స్, భోజనం, రవాణా ఖర్చు ప్రభుత్వానిదే. దీనికితోడు అసెంబ్లీ హాల్‌లో ఏసీలు, లైటింగ్, లైవ్ టెలికాస్ట్, వాటి నిర్వహణ సిబ్బంది, క్యాంటీన్, కాగితాల ముద్రణ ఖర్చులు అదనం. ఇవి కాకుండా సభ జరిగే రోజున ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రోజువారీ భత్యం రూ. 2,000, ప్రయాణ భత్యం, హైదరాబాద్‌లో ఉచిత బంగ్లా, కారు, ఇద్దరు పీఏల జీతాలను ప్రభుత్వమే భరిస్తుంది. సభకు హాజరు కాకపోయినా జీతం వస్తుంది కానీ డైలీ అలవెన్స్ మాత్రం సభకు వస్తేనే లభిస్తుంది. ఇలా అన్నీ కలిపితే కేవలం ఒక రోజుపాటు (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా లెక్కన) రాష్ట్ర శాసనసభ నిర్వహణకు దాదాపు రూ. కోటి నుంచి రూ.కోటిన్నర దాకా ఖర్చవుతుంది.

# ఈ నేల 20 న పాంచజన్యానికి కదలిరండి,కోస్గి సభను విజయవంతం చేయండి







- తెలంగాణ ఆశయ సాధనే లక్ష్యం,ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయం
- పాంచజన్య సంకల్ప సభకు భారీగా తరలిరండి...గొంగళ్ల రంజిత్‌కుమార్ పిలుపు
- సామాజిక న్యాయం కోసం మరో సంకల్పం,పేద బడుగు వర్గాల కోసం పోరాటం
- అమరవీరుల ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తాం,తెలంగాణ రక్షణ సేన నాయకులు
- కొత్తకోటలో పాంచజన్య సంకల్ప సభ గోడపత్రికల ఆవిష్కరణ
- దేవరకద్ర నుంచి భారీగా తరలివెళ్దాం పాంచజన్య సంకల్ప సభకు దామోదర్‌గౌడ్ పిలుపు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 13 మీ వార్త

కొత్తకోట మండల న్యూస్ : తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఈ నెల 20 ఆదివారం మధ్యాహ్నం 2:00,గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సభ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్‌కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, సామాజిక న్యాయం, విద్య, వైద్యం, అభివృద్ధి వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.కొత్తకోటలోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రంజిత్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర ఇన్‌చార్జి దామోదర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాంచజన్య సంకల్ప సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటం, అమరవీరుల త్యాగాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, సమస్యలు, అభివృద్ధి అవసరాలపై నిరంతరం చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, సామాజిక న్యాయం, అభివృద్ధి వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లడమే తెలంగాణ రక్షణ సేన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడుతూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.విద్య, వైద్యం వంటి మౌలిక రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందడంతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యం ఉండాలని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

**టీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర ఇన్‌చార్జి గండోళ్ల దామోదర్‌గౌడ్ మాట్లాడుతూ...**

ప్రజలే బలం, ప్రజల సమస్యలే ఎజెండా,ప్రజల నుంచి వచ్చే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం రాజకీయ, సామాజిక ఉద్యమాల ప్రధాన బాధ్యత అని దామోదర్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు పాంచజన్య సంకల్ప సభ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును తెలియజేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుంచి యువత, మహిళలు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పేద వర్గాలకు సామాజిక న్యాయమే ధ్యేయం.పేద, బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించడమే తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ధ్యేయమని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.కోస్గిలో జరగనున్న పాంచజన్య సంకల్ప సభకు దేవరకద్ర నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సామాజిక న్యాయం, అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై మరింత బలమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.సభపై ఆసక్తి, ప్రచారానికి శ్రీకారం,కోస్గిలో నిర్వహించనున్న సభ నేపథ్యంలో కొత్తకోటలో గోడపత్రికల ఆవిష్కరణతో ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సభ ఉద్దేశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆయన కోరారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై చర్చకు వేదికగా పాంచజన్య సంకల్ప సభను నిర్వహిస్తున్నట్లు దామోదర్ గౌడ్ తెలిపారు. సభకు భారీగా జనసమీకరణ చేసి విజయవంతం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**తెలంగాణ రక్షణ సేన మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ వై. వెంకట్రామూర్తి మాట్లాడుతూ...**

తెలంగాణలోని ప్రతి ప్రాంతం సమానంగా అభివృద్ధి చెందాలని, గ్రామీణ ప్రాంతాల సమస్యలకు కూడా సముచిత ప్రాధాన్యం దక్కాలని వెంకట్రామూర్తి ఆకాంక్షించారు. రైతులకు గిట్టుబాటు ధర, యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు మెరుగైన విద్యా వైద్య సదుపాయాలు అందేలా విధానాలు ఉండాలని అన్నారు.ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా, తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేసే శక్తిగా తెలంగాణ రక్షణ సేన ముందుకు సాగుతుందని తెలిపారు. పాంచజన్య సంకల్ప సభలో తెలంగాణ భవిష్యత్తు, ప్రజల సమస్యలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చకు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి విజయ్ ముదిరాజ్, కొత్త శ్రీను, బుచ్చిబాబు,శ్యామ్, నిజాముద్దీన్, నాగేష్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణోత్సవం..

ఉప్పల్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):





ఉప్పల్ మండే మార్కెట్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవానికి భక్తులు, ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.
కళ్యాణోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గుడి మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు, ఆటో యూనియన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి, శనిగరం తిరుమలేష్, జట్ట కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, సుక్క కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి జిల్లా ఎస్పీ

- పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి
- డీజేలు, అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదు

ఆన్‌లైన్‌లో వివరాల నమోదు కోసం
:https://policeportal.tspolice.gov.in

- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 13 మీ వార్త



వనపర్తి టౌన్ న్యూస్ :ఈ నెల 14వ తేదీ సోమవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వనపర్తి జిల్లా పరిధిలో గణేష్ మండపాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుశాఖకు సమాచారం అందించి అనుమతి పొంది భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసుశాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ తెలిపారు.
ఈ https://policeportal.tspolice.gov.in ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.మండపాల దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డి.జె. లకు అనుమతి లేదని అన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసు యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 లేదా 112 కు సంప్రదించాలని ఎస్పీ తెలిపారు...

# విశ్వశాంతి మహాయాగంతో వనపర్తిలో ఆధ్యాత్మిక శోభ

- లోకక్షేమం కోసం 15 రోజుల మహాయాగం,భక్తి, వేదఘోషలతో మార్మోగుతున్న వనపర్తి
- యాగశాలలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు

హోమంలో పాల్గొని యాగ సంకల్పంలో భాగస్వామ్యం,స్వామీజీ ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే

- ప్రజల సుఖసంతోషాలు, సుభిక్షం, ఆయురారోగ్యాలే లక్ష్యంగా మహాయాగం ఎమ్మెల్యే
- సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు మహాయాగం వేదిక

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 13 మీ వార్త**

వనపర్తి టౌన్ న్యూస్ : శ్రీ శ్రీ శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి సంకల్పంతో వనపర్తిలో నిర్వహిస్తున్న 15 రోజుల విశ్వశాంతి మహాయాగం భక్తి, ఆధ్యాత్మికత, వేదఘోషల మధ్య వైభవంగా కొనసాగుతోంది. యాగశాల పరిసర ప్రాంతమంతా వేదపండితుల మంత్రోచ్ఛారణలు, వేదఘోషలు, హోమాగ్ని పరిమళాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.లోకక్షేమం, ప్రజల సుఖసంతోషాలు, సుభిక్షం, ఆయురారోగ్యాలు, సమాజంలో శాంతి నెలకొనాలని సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మహాయాగానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. యాగ కార్యక్రమాలతో వనపర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి యాగ కార్యక్రమానికి హాజరయ్యారు. యాగశాలలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగ సంకల్పంలో భాగస్వాములై, శ్రీ శ్రీ శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి ఆశీస్సులు పొందారు.







**ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ...**

ప్రజల సుఖసంతోషాలు, సుభిక్షం, ఆయురారోగ్యాల కోసం నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయాగం ఎంతో పవిత్రమైనదని అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సానుకూల ఆలోచనలు పెంపొందించేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఆధునిక జీవన విధానంలో క్రమంగా కనుమరుగవుతున్న సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి మహాయాగాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భక్తి, ధర్మం, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు ఈ మహాయాగం ఒక చక్కని వేదికగా నిలుస్తోందన్నారు.యువతతో పాటు ప్రతి ఒక్కరూ మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకుని ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. మహాయాగం విజయవంతంగా కొనసాగాలని, స్వామీజీ వారి సంకల్పం నెరవేరాలని కోరుకున్నారు. ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ యాగ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి ఎస్ ఎల్ ఎన్ రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, స్థానిక కౌన్సిలర్ విభూది మహేశ్వరి, విజయలక్ష్మి,పరుశురాం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు రమేష్ చంద్ర, బి.కృష్ణ, పాల రవి, గొల్ల రవి, విభూతి నారాయణ, పెబ్బేరు మండలాధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు గొల్ల వెంకటయ్య, రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గణేష్ ఉత్సవాల ఆహ్వానం

- నంది హిల్స్‌లో ఎమ్మెల్యేను కలిసిన మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్
- వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల వద్ద విఘ్నేశ్వరుడి పూజకు రావాలని ఆహ్వానం
- ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఆహ్వాన పత్రిక అందజేసిన చీర్ల చందర్,తప్పకుండా హాజర వుతానని ఎమ్మెల్యే హామీ

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 13 మీ వార్త**

వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి పట్టణంలో నిర్వహించనున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కార్యక్రమానికి ఆహ్వానించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆదివారం నంది హిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను



మర్యాదపూర్వకంగా కలిశారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటు చేయనున్న విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి చీర్ల చందర్ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఆహ్వానానికి స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ ఐకమత్యంతో జరుపుకోవాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చీర్ల చందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, రవి యాదవ్, కృష్ణబాబు, కాంగ్రెస్ పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

- పదవి అనేది కేవలం అలంకారం మాత్రమే. పదవి లేకపోయినా ప్రజల్లోనే ఉంటాం మాజీ మంత్రి కొండా సురేఖ

**మన మీ వార్త సెప్టెంబర్ 13 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ఈరోజు వరంగల్ లోని ఎం కె నాయుడు హోటల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ కొండా దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కొండా దంపతుల లక్ష్యమని తెలిపారు. పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ కృతజ్ఞత అనేది మా రక్తం మా కుటుంబంలో ఉంది అని కొండా మురళి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో 24 మంది కార్పొరేటర్లు గెలిపిస్తానని తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి టికెట్ దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు. మమ్మల్ని నమ్ముకుని చాలామంది నాయకులు ఉన్నారని కొండా మురళి మాటంటే మాటేనని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు పోతామని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలే కొండా దంపతుల బలమని కాంగ్రెస్ పార్టీలోనే కొండా దంపతులు కొనసాగుతారని మరోసారి కొండా మురళి స్పష్టం చేశారు.నా శరీరంలో ఇంకా నాలుగు బుల్లెట్స్ ఉన్నాయి.మీ ఆశీస్సులు నన్ను బ్రతికిస్తున్నాయని తెలిపారు."మాజీ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ" కాంగ్రెస్ పార్టీని విడిపోయేది ఏం





లేదని విలువలకు కట్టుబడి కొండా దంపతులు రాజకీయాలు చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. గత పది రోజులుగా కొండా దంపతులను నమ్ముకున్న కార్యకర్తలు మనోవేదనకు గురైయ్యారనితెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాకు ఇచ్చిన పదవికి ఎక్కడ మచ్చ తీసుకుని రాలేదని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజాసేవలోనే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి పదవి పోయినందుకు బాధ లేదని కానీ అకారణంగా తొలగించారనే వేదన మాత్రం ఉందన్నారు పదవి అనేది కేవలం ఒక అలంకారం మాత్రమే పదవి లేకపోయినా ప్రజల్లోనే ఉంటాం మళ్లీ మంచి రోజులు వస్తాయని మాజీమంత్రి సురేఖ తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో అవకాశవాదం ఎక్కువైందని ఉదయం ఒక పార్టీలో ఉండి సాయంత్రానికి మరో పార్టీలోకి మారే సంస్కృతి పెరిగిందని విమర్శించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి కోసం మంత్రి పదవికి రాజీనామా చేశానని ఆ తర్వాత కొంతమంది గుంట నక్కల వాళ్ళ కాంగ్రెస్ పార్టీ టికెట్ రాలేక పోతే కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారు. నాడు అధికారంలో ఉన్న మంత్రిని ఓడించి గెలిచాం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో నాకు మళ్ళీ మంత్రి బాధ్యతలు వచ్చాయని తెలిపారు. కొండా దంపతులు విలువలకు కట్టుబడి రాజకీయాలు చేస్తారని కొండా దంపతుల మీద మాట్లాడే నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని మాజీ మంత్రి సురేఖ తెలిపారు. పార్టీ అధిష్టానం నుండి ఫోన్స్ వస్తున్నాయని పార్టీని వీడమని అధిష్టానానికి చెప్పామని వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తామని సురేఖ తెలిపారు. త్వరలోనే కొండా మురళి కి చైర్మన్ పదవి వరిస్తుందని వరంగల్ తూర్పు నియోజకవర్గం లో 24 మంది కార్పొరేటర్ లను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని మాజీ మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా తెలిపారు.

## టీమిండియాలోకి ఎవరూ ఊహించని ప్లేయర్లు?

ఈ నెలఖారులో వెస్టిండీస్‌తో ప్రారంభం కానున్న వన్డే, టీ20 సిరీస్‌కు భారత జట్లను బీసీసీఐ సెలక్షన్ కమిటీ సోమవారం ప్రకటించే అవకాశముంది. అయితే మహారాష్ట్ర బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుండడంతో అతడి స్థానంలో గైక్వాడ్‌ను ఎంపిక చేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్-వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానుండగా.. అదే సమయంలో భారత మరో జట్టు ఆసియా క్రీడల్లో బిజీగా ఉండనుంది. ఒకే సమయంలో రెండు వేర్వేరు టోర్నీలు జరుగుతుండటంతో జట్ల ఎంపిక సెలక్టర్లకు పెద్ద



సవాలుగా మారింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి కీలక ప్లేయర్లు ఏషియన్ గేమ్స్ కారణంగా విండీస్‌తో వన్డేలకు అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ బుమ్రా ఆసియా క్రీడల్లో పాల్గొనకపోతే కచ్చితంగా విండీస్ సిరీస్‌లో ఆడుతాడు. రుతురాజ్ చివరగా డిసెంబర్ 2025లో దక్షిణాఫ్రికాపై భారత తరపున ఆడాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ సాధించినప్పటికి, జట్టులో పోటీ కారణంగా అతడు చోటు కోల్పోయాడు. సీనియర్ జట్టులో లేకపోయినా భారత 'ఎ' జట్టులో మాత్రం రెగ్యులర్ సభ్యునిగా రుతురాజ్ ఉన్నాడు. ఆస్ట్రేలియా 'ఎ'తో జరగనున్న అనాధికరిక వన్డే సిరీస్‌లో ఇండియా-ఎ కెప్టెన్‌గా గైక్వాడ్ వ్యవహరించనున్నాడు. ఇక గైక్వాడ్‌తో పాటు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కూడా తిరిగి వన్డే జట్టులోకి రానున్నట్లు సమాచారం. కేఎల్ రాహుల్‌కు బ్యాకప్‌గా అతడిని తీసుకోవాలని సెలక్టర్లు యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఆసియాకప్, విండీస్ వన్డే షెడ్యూల్
సెప్టెంబర్ 27: విండీస్‌తో తొలి వన్డే
సెప్టెంబర్ 28: ఆసియా క్రీడల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్
సెప్టెంబర్ 30: గౌహతిలో విండీస్‌తో రెండో వన్డే
అక్టోబర్ 1: ఆసియా క్రీడల సెమీ-ఫైనల్
అక్టోబర్ 3: విండీస్‌తో మూడో వన్డే.. అదే రోజు ఆసియా క్రీడల స్వర్ణ, కాంస్య పతకాల మ్యాచ్‌లు

# టీఎస్- హైదరాబాద్ టీ -30 టోర్నమెంట్‌లో థలైవాస్ జట్టు రన్నరప్

---క్రీడాకారులను అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):**



కీసరలోని డీపీ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన టీఎస్- హైదరాబాద్ టీ -30 క్రికెట్ టోర్నమెంట్‌లో నరేష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో థలైవాస్ జట్టు ఫైనల్‌కు చేరుకుని రన్నరప్‌గా నిలిచింది.ఈ జట్టుకు చెందిన క్రీడాకారులు ఎా. సాత్విక్ గౌడ్ (కెప్టెన్), సాయి శ్రీకర్, సాయి భార్గవ్, రామ్ చరణ్, సుమంత్, మనీష్ టాటా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి ఫైనల్ వరకు అద్భుతంగా పోరాడారు.మ్యాచ్‌కు ముందు ఈ క్రీడాకారులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ జెర్సీలను స్పాన్సర్ చేసి ప్రోత్సహించారు. ఆయన అందించిన ప్రోత్సాహంతో క్రీడాకారులు ఉత్సాహంగా పోటీలో పాల్గొని జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లి రన్నరప్‌గా నిలిచారు.అనంతరం రన్నరప్ ట్రోఫీతో క్రీడాకారులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను అభినందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, క్రీడాకారులు క్రమశిక్షణతో మరింత కష్టపడి రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రీడల్లో మరింత ప్రతిభను కనబరిస్తే భవిష్యత్తులో వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# మట్టి వినాయక ప్రతిమలను పంచిన వెంకటేష్ గౌడ్

**కూకట్పల్లి సెప్టెంబర్ 13( మన మీ వార్త)**



పర్యావరణ హితమే లక్ష్యంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వారి చేతులమీదుగా వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, విషపదార్థాలు ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి ప్రజలందరూ మట్టి గణనాథులనే పూజించాలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కట్టా శ్రీనివాస్, నరసింహ చారి, సుధాకర్, శ్రీకాంత్, శ్రీను, సాయి ప్రభాకర్, రమేష్, వివేక్, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్‌లో పర్యావరణహిత గణేష్ విగ్రహాల పంపిణీ చేసిన వి ఎస్ ప్రకాష్ రెడ్డి





**నాచారం, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాచారం డివిజన్‌లో వి.ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హెచ్.ఆర్. మోహన్, శ్రీకాంత్ గౌడ్, రఘు, నర్సింగ్ రావు, అజీమ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్, రమేష్, లింగయ్య, ఉమా, ధనలక్ష్మి, నజ్మా తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**కాసిపేట, సెప్టెంబరు 13: (మన మీ వార్త మండల ప్రతినిధి)**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కాసిపేట మండలం కొండాపూర్ లో ఆదివారం పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. బెల్లంపల్లి ఎఫ్‌పీసీ ఆధ్వర్యంలో, ఎంబడి కిషన్, ఆయన బృందం సభ్యులు బీసీ సంక్షేమ సంఘం సౌజన్యంతో మండల ప్రజలకు 200 మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంబడి కిషన్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారుచేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల జల వనరులు కలుషితమై జలచరాలకు హాని కలుగుతోందన్నారు. ప్రకృతికి ఎలాంటి నష్టం కలగకుండా సంప్రదాయబద్ధంగా మట్టి గణపతులను పూజించాలని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎఫ్‌పీసీ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేసిన నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

## చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిట్యాల సెప్టెంబర్ 13 (మీవార్త)**



చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన వై సతీష్ ను ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బేట అనిల్ కాంగ్రెస్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్. టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ .సర్పంచ్ కొడారి అశో.క్ మాజీ సర్పంచ్ చిలుకల రాయకోమురు .కొక్కుల సదానందం. మాజీ పాక్స్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్. ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు. నర్రా శివరామ కృష్ణ .అల్లం రాజు .బుర్ర మల్లేష్ .గాజే శంకరయ్య .ఏకు కిషన్. తదితరులు పాల్గొన్నారు....

## సంఘం బలోపేతనికి కృషి చేస్తా :

**- బీజేఆర్ నగర్ గౌడ సంఘం నూతన అధ్యక్షుడి గా దుబ్బాక రవీందర్ గౌడ్:**

**జవహర్‌నగర్ సెప్టెంబర్ 13:(వార్త ప్రతినిధి)**



బీజేఆర్ నగర్‌తో పాటు పరిసర కాలనీల గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తలు, సభ్యుల సమావేశంలో ఈ ఎన్నిక



జరిగింది. గౌడ కులస్తులందరి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించారు. సంఘం అధ్యక్షుడిగా దుబ్బాక రవీందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మెరుగు బిక్షపతి గౌడ్, తండా ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండకింది భరత్ గౌడ్, కోశాధికారిగా దంతూరి శివకుమార్ గౌడ్, సహాయ కార్యదర్శిగా దుబ్బాక నవీన్ గౌడ్ నియామకమయ్యారు.

సంఘం సలహాదారులుగా వడ్లకొండ వెంకటేష్ గౌడ్, మొక్తల శంకరయ్య గౌడ్, పుట్ట బిక్షపతి గౌడ్ వ్యవహరిస్తారు. కార్యవర్గ సభ్యులుగా బి. ఈశ్వర్ గౌడ్, బి. కృష్ణ గౌడ్, ఎన్. వెంకన్న గౌడ్, దంతూరి రజినీకుమార్ గౌడ్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దుబ్బాక రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘంలోని ప్రతీ ఒక్కరి సలహాలు, సూచనలు తీసుకుంటూ, అందరినీ కలుపుకొని సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ పదవిని ఒక బాధ్యతగా స్వీకరించి బీజేఆర్ నగర్ గౌడ సంఘం బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సెప్టెంబర్ 17 నాంపల్లి బహిరంగ సభను జయప్రదం చేయండి:

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పిలుపు**

**జవహర్‌నగర్ సెప్టెంబర్ 13: (వార్త ప్రతినిధి)**



ఈ నెల 17న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కు సీపీఐ భారీ బహిరంగ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు తాండోపతండాలుగా తరలివచ్చి జయప్రదం చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమామహేష్ పిలుపునిచ్చారు. కాప్రా మండల సీపీఐ కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన జవహర్‌నగర్‌లోని గిరిప్రసాద్ నగర్‌లో మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ.. గిరిప్రసాద్ నగర్‌లో దీర్ఘకాలంగా వేధిస్తున్న వీధిలైట్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇక్కడ ఇండ్లు నిర్మించుకున్న వారికి, గతంలో అందించిన విధంగానే నోటరీ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన విద్యుత్ మీటర్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, సీనియర్ నాయకులు సీహెచ్ దశరథ, కాప్రా మండల ఎ ఐ టీ యూ సి అధ్యక్షుడు అంబాల ఎల్లయ్య, గిరి ప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి, కొండా సత్యం సాగర్, మండలం సహాయ కార్యదర్శి మోతె రాజేశ్వరి, రైతు సంఘం నాయకులు పి. నరసింహ, కే. జయమ్మ, మాధవి, కురుమయ్య, నాని, స్వామిదాస్, రాజు నాయక్, లింగయ్య, జయ, అనసూయ, సీహెచ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**మన మీ వార్త సెప్టెంబర్12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని అనుగ్రహంతో జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని కోరారు. సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలిపారు.

# హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**మన మీ వార్త సెప్టెంబర్13**
**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి**

నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించిన కలెక్టర్ హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్ష ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే పరీక్ష ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరిశీలించారు.
యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష రాసేందుకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ తీరును, పటిష్ట ఏర్పాట్లను, పరీక్షా కేంద్రంలో కల్పించిన తాగునీరు, విద్యుత్, తదితర సదుపాయాలను కలెక్టర్ అధికారులను



అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణకు సంబంధించి నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, అదనపు తహసిల్దార్ రవి, ఇతర అధికారులు ఉన్నారు.

పరీక్షల రాష్ట్ర పరిశీలకులు సురేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్
జిల్లాలోని యూనివర్సిటీ ఆర్ సైన్స్ సైన్స్ కళాశాలలో



ఆదివారం నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ, అదేవిధంగా వడ్డేపల్లి లోని పింగిలి ప్రభుత్వ బాలికల డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహించే కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షల రాష్ట్ర పరిశీలకులుగా నియమితులైన కేకేఎస్ సురేష్ బాబును హనుమకొండ లోని హోటల్ హరిత కాకతీయ వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

# హనుమకొండ మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలి

**- పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వారికి పూర్తి సహకారం**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**మన మీ వార్త సెప్టెంబర్ 13 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

మున్సిపల్ గెస్ట్ హౌస్ సమీపంలో శివకుమార్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న మట్టి గణపతి విగ్రహాల స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ మున్సిపల్ గెస్ట్ హౌస్ సమీపంలో శివకుమార్ అనే వ్యక్తి చెరువు మట్టితో సహజంగా, పర్యావరణహితంగా తయారుచేసిన మట్టి గణపతి విగ్రహాల స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానం, వాటి ప్రత్యేకతలను పరిశీలించారు. ఈ సందర్భంగా మట్టి గణపతికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు.
గత పన్నెండుసంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు శివ కుమార్ కలెక్టర్ కు వివరించారు.
మట్టి విగ్రహాలను చాలా ఆకర్షణీయంగా తయారు



చేశారని కలెక్టర్ ప్రశంసించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించి, ప్రకృతి వనరులను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు.
చెరువు మట్టితో సహజంగా తయారు చేసిన గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండ ఉంటుందన్నారు.
మట్టి విగ్రహాల నిమజ్జనం సులువుగా జరుగుతుందని, నిమజ్జనం అనంతరం లభించే మట్టిని చెట్లకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు.



మట్టి గణపతులను ప్రతిష్టించడంపట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని అన్నారు.
మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వారికి జిల్లా యంత్రాంగం పరంగా పూర్తి సహకారం ఉంటుందన్నారు.
ప్రకృతి వనరులను కాపాడుకుందామన్నారు. పర్యావరణ హితమైన వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

## వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త సెప్టెంబర్ 13 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




సోమవారం నిర్వహించనున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.
విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ఆకాంక్షించారు.
వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగాన్ని నివారించాలని సూచించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లాలో రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండి, పంటల సాగు అనుకూలంగా కొనసాగి రైతులు సుభిక్షంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో నిర్వహించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భక్తి భావంతో, హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా పండుగను నిర్వహిస్తూ సమాజంలో సోదరభావం, ఐక్యతను చాటాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజలు నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## వాతావరణ హెచ్చరికల నిమిత్తం ముందస్తు జాగ్రత్తల నిమిత్తం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**మన మీ వార్త సెప్టెంబర్ 13 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అతి భారీ వర్షాలు, జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.
భారీ వర్షాల నేపద్యం లో జిల్లా కలెక్టర్ సంబధిత అధికారులతో ఆదివారం సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి, ముందస్తు జాగ్రత్త ల నిమిత్తం జిల్లా ప్రజల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.
హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, హెల్త్ క్యాప్ లు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, కల్వర్టులు, వంతెనల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని, అధికారులు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లా కలెక్టరేట్ లో ప్రజలసౌకర్యార్థం కంట్రోల్ రూమ్ లో టోల్ ఫ్రీ నెంబర్. 9154252936, 24 గంటలు అందుబాటులో ఉంటుందని ప్రజలకు సూచించారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ సీసీగా ఇషాక్.. పీఆర్వోగా తిరుపతి..!

**- వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కీలక మార్పులు**

**- సీసీ వేణుగోపాల్ రావు, పీఆర్వో మోహన కృష్ణపై బదిలీ వేటు**

**మన మీ వార్త సెప్టెంబర్13 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కీలక బదిలీలు చోటుచేసుకున్నాయి. కమిషనరేట్ క్యాంపు క్లర్క్ (సీసీ)గా పనిచేస్తున్న వేణుగోపాల్ రావు, పౌర సంబంధాల అధికారి (పీఆర్వో) మోహన కృష్ణలను బదిలీ. వారి స్థానంలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేస్తున్న ఏవో ఇషాక్‌ను కొత్త క్యాంపు క్లర్క్ (సీసీ)గా, సుబేదారి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తిరుపతిని పౌర సంబంధాల అధికారి (పీఆర్వో)గా నియమించారు.

# యాప్‌రం ఎక్కువే!

**వివాహేతర సంబంధాల యాప్ వినియోగంలో టాప్--5లో హైదరాబాద్**

**డేటా దుర్వినియోగం, సైబర్ నేరగాళ్ల ముప్పు పొంచి ఉందంటున్న పోలీసులు**

**సమస్యలకు ఇలాంటి యాప్‌లు పరిష్కారం కాదంటున్న మానసిక వైద్య నిపుణులు**



**హైదరాబాద్:** వివాహేతర సంబంధాల యాప్‌ల వినియోగంలో దేశంలోని టాప్--5 నగరాల్లో హైదరాబాద్ ఉన్నట్లు తేలింది. డిస్క్రీషన్ డేటింగ్(రహస్య డేటింగ్) పేరిట వివాహేతర సంబంధాలు ఏర్పరుచుకోవడానికి కెనడాకు చెందిన ఓ యాప్ అడ్డాగా మారింది. తాజాగా ఆ విదేశీ యాప్ సంస్థ ప్రకటించిన తాజా గణాంకాల ప్రకారం దేశంలో 5 లక్షల మందికిపైగా యాక్టివ్ యూజర్లు ఉండగా.. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 1.10 లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారు. యూజర్ల సంఖ్య ఆధారంగా దేశంలోనే టాప్--5 నగరాల్లో భాగ్యనగరం ఉందని కంపెనీ పేర్కొంది. ఐటీ కారిడార్లు గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల నుంచే 60 శాతం ట్రాఫిక్ తమ యాప్‌నకు వస్తోందని వెల్లడించింది. మొత్తం యూజర్లలో 68 శాతం మంది 25 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వారు ఉంటున్నారట. కొన్ని నివేదికల ప్రకారం..ఈ యాప్ కొత్త సబ్‌స్క్రైబర్లలో భారత్ ప్రపంచంలోనే 3వ స్థానంలో ఉంది.

### యాప్ ఫీచర్లలో గోప్యత

ఇండియా యూజర్ ట్రెండ్స్ అండ్ డేటా ప్రైవసీ నివేదిక ప్రకారం.. ఈ యాప్ అందించే రహస్య ఫీచర్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఫొటోలను బ్లర్ చేసుకొనే అవకాశం ఉండటం, క్రెడిట్ కార్డులతో చెల్లింపుల విధానం, బ్యాంక్ స్టేట్‌మెంట్లలో యాప్‌ పేరు కనిపించకుండా బిల్లింగ్ చేయడం వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉండటం వల్ల ఇది ఇలాంటి కార్యకులాపాలకు పాల్పడేవారికి ఆకర్షణీయంగా మారుతోంది.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

- పటాన్ చేరు సెప్టెంబర్ 13 మీ వార్త ప్రతినిధి :
- లక్ష్మీ సాయి మెడోస్, మధురానగర్ కాలనీలలో ఘనంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రకృతికి హాని కలిగించని మట్టి వినాయకులనే పూజించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోనిఅమీన్‌పూర్ బీరంగూడ డివిజన్, లక్ష్మీ సాయి మెడోస్ మరియు మధురానగర్ కాలనీలలో స్థానికులతో కలిసిఆయన మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు.రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై మూగజీవాలతో పాటు మానవ మనుగడ కూడా ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు నేర్పిన సంప్రదాయ పద్ధతిలో మట్టితో చేసిన ప్రతిమలను పూజించడమే భారతీయ సంస్కృతి అని స్పష్టం చేశారు. కాలనీ వాసులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుండడం శుభపరిణామమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కోరారు.ఈ



కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్, నందారం సందీప్ గౌడ్,సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురు పీఠంలో మట్టి వినాయకునికి ప్రాణప్రతిష్ట -సాయంత్రం శ్రీ పాద వల్లభునికి పూజలు

**సోమవారం మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (13):** సోమవారం భాద్రపద శుద్ధ చవితి రోజున శ్రీ శ్రీపాద వల్లభుల జయంతి కూడా ఉంటుంది.కావున ఆరోజు ఉదయం శ్రీ గురు పీఠం లోని శ్రీ శంఖు చక్ర సహిత వర సిద్ధీ వినాయకుడు మరియు మట్టి వినాయకుని ప్రాణ ప్రతిష్ట చేసి గణేశ ప్రార్థనతో ప్రారంభమై గణేష షోడోపచార పూజ నిర్వహించబడుతుందని ప్రముఖ సంఘ సేవకులు, గురుపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ద గౌని శివకుమార్ గౌడ్ తెలిపారు.అనంతరం శ్రీ గణేశ ఉప నిషత్తు,గణేశ తాళం,గణేశ పంచరత్న గీతం,గణేష మంగళహారతి ఉంటుందని అదేవిధంగా సోమవారం సాయంత్రం శ్రీపాద వల్లభుల స్తోత్రపటనం షోడోప్రచార పూజ దివ్య మంగళ హారతి వినాయక చవితి తో సంబంధం:వినాయకుడు విఘ్నాలను తొలగించే వాడు. శ్రీపాద వల్లభలు కూడా భక్తుల కష్టాలని విఘ్నాలు తొలగించడానికి ఆరోజే అవతరించారు.అందుకే వినాయక చవితి రోజున శ్రీపాద వల్లభులను పూజిస్తే విఘ్నాలు తొలిగి జ్ఞానం, సంతానం,ఐశ్వర్యం, లభిస్తాయి శ్రీపాద వల్లభులు నిత్యం సజీవులు వారు ఎక్కడికి వెళ్లలేదు. శ్రీపాద రాజ్యం శరణం ప్రపద్యే అని భక్తితో పిలిస్తే చాలు నేటికీ కురువపురములో సూక్ష్మ రూపంలో ఉండి



భక్తులను కాపాడుతున్నారని భక్తుల నమ్మకం.అందుకే ఈ వినాయక చవితి రోజున ఉదయం వినాయకుడి పూజ సాయంత్రం శ్రీపాద వల్లభ పూజ చేయడం మహా పుణ్య ప్రదం, తదుపరి వినాయక వ్రతము ఉంటుంది.కావున భక్త మహాశయులందరూ వినాయక చవితి రోజు ఉదయం సాయంత్రం శ్రీ గురు పీఠంలో జరుగుతున్న శ్రీ వినాయకుని పూజలు మరియు సాక్షాత్తు ప్ర ప్రతమ దత్తాత్రేయ అవతారమైన శ్రీపాద వల్లభుల షోడుపచార పూజలకు విచ్చేసి పరమ పవిత్రమైన ఆ రోజున శ్రీ గురు పీఠములోని శ్రీ శంకు చక్ర సహిత వరసిద్ధి వినాయకుడు మరియు శ్రీ దత్తాత్రేయ పంచాయతనం లోని శ్రీపాద వల్లభులను దర్శించి ప్రార్థించి తరించవలసిందిగ శ్రీ గురుపిఠం ట్రస్ట్ సభ్యులు కోరారు.

## బోడుప్పల్ వీరారెడ్డి నగర్ చౌరస్తా లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

- మేడ్చల్ రూరల్ జిల్లా ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 13 (మన మీ వార్త):**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడ్చల్ రూరల్ జిల్లా ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో, మట్టి గణపతులను బోడుప్పల్ సాయిబాబా టెంపుల్ దగ్గర వీరారెడ్డి నగర్ కాలనీ చౌరస్తా నందు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ కార్యక్రమం చేయటం జరిగినది. ఈ కార్యక్రమం ఎండోమెంట్స్ కన్వీనర్ ఆదిమూలం కరుణాకర్, జిల్లా జాయింట్ కన్వీనర్ నోముల విశ్వేశ్వరరావు , కన్వీనర్ జాయింట్ కన్వీనర్ అశోక్, మాధవి ,భువనేశ్వరి సాయి కృష్ణ , పాకాల వెంకటేష్ , మారుతి ప్రభాకర్ బాబర్ ,ఈనగంటి బ్రహ్మం, ఎండోమెంట్ సెల్ కార్యవర్గం అందరూ పాల్గొనడం జరిగినది .ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ పని భూషణ్ , మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ గోనె శ్రీనివాస్,సెక్రెటరీ ఎం పద్మా రెడ్డి , వేమనూరు







మురళీధర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్య రెడ్డి, ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ రాయబారపు వేణుగోపాల్, బోడుప్పల్ బిజెపి అధ్యక్షులు తలారి రవి యాదవ్ , జనరల్ సెక్రెటరీ భానుగుంట వేణుగోపాల్, దొంతి నవీన్, బిజెపి సీనియర్ నాయకులు ఎదులాబాద్ ఇంచార్జి రసాల నర్సింగ్ రావు, కాంటెస్టెంట్ కార్పొరేటర్ ఆదిమూలం రమాదేవి, కాంటెస్టెంట్ కార్పొరేటర్ లీలావతి , బీజేవైఎం జనరల్ సెక్రెటరీ ధర్మపురి అరవింద్, బీజేవైఎం నాయకులు వంశీ ముదిరాజ్, నాని , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ బోడుప్పల్ కో కన్వీనర్ గొల్లపూడి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు పి సంధ్య, చక్రవర్తి శ్రీనివాస్, ఐలయ్య యాదవ్, ఆర్ సుధాకర్,నర్సింగ్ రావు, లక్ష్మీపతి రాజు, అనేకమంది గణనాథుని భక్తులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం నందు గౌరవ పెద్దలు చేత మహా గణనాథుని ప్రతిమలను బోడుప్పల్ పుర ప్రజలకు ఉచితముగా అందించడం జరిగినది .ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లాలోని ఎండోమెంట్ నాయకులందరూ పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

మన మీ వార్త సెప్టెంబర్ 13 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

- అమరవీరుల త్యాగాలను అవమానించడంలో , కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ చరిత్రను తాకట్టు పెట్టిన బిఆర్ఎస్, కాంగ్రెస్.

తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ రోజు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వెంకట్రామ జంక్షన్‌లో గల భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి విగ్రహాన్ని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు పాలతో శుద్ధి చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు మాట్లాడుతూ... నాడు నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు పోషించిన పాత్ర అజరామరమైనదని కొనియాడారు.
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి, ఇక్కడి ప్రజలకు స్వేచ్ఛా వాయువులు అందించిన పటేల్ గారి ధీరత్వాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన కోరారు.
-గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా





తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానించాయని మండిపడ్డారు.
-పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక నిర్దిష్ట వర్గం ఓటు బ్యాంకు రాజకీయాలకు లొంగిపోయి, ఎంఐఎం పార్టీ ఒత్తిళ్లకు తలవొగ్గి విమోచన దినోత్సవాన్ని విస్మరించిందని ధ్వజమెత్తారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహనీయుల చరిత్రను కనుమరుగు చేయాలని చూసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
-మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పాత బాటలో పయనిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ప్రాధాన్యత ఇస్తూ, విమోచన దినోత్సవాన్ని నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, మార్టిన్ లూథర్, బైరి శ్యాంసుందర్, మాచర్ల దీన్ దయాల్, గోగికార్ అనిల్ కుమార్, అంకాల జనార్ధన్, నోముల రతన్, కూచన క్రాంతి కుమార్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అపురూప రజనీష్, గుర్రాల చంద్రమౌళి, ఏల్లబోయిన చంద్రమోహన్, బండి సుజాత, మార్త ఉషారాణి, సత్యనారాయణ, కోమాకుల నాగరాజు, సూర శీను, తాళ్లపల్లి శ్రీనివాస్, జన్ను ప్రభాకర్, బోడకుంట్ల శివశంకర్, తమ్మిశెట్టి క్రాంతికుమార్, బొడ్డు రాకేష్, వైట్ల గణేష్, సూరజ్, రాఘవాచారి, రవిరాం, వెంకటేష్ ,ప్రవీణ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు .

## టి.జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

**జగిత్యాల :** బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నీరుగార్చిందన్నారు. గతంలో కేసీఆర్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలని సూచించారు. బీఆర్ఎస్‌లోనే కార్యకర్తలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## భక్తి భావంతో శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

- మట్టి గణపతుల ఏర్పాటుతో పర్యావరణ పరిరక్షణకు చేయూతనివ్వాలి
- జిడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

మన మీ సెప్టెంబర్ 13 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నగర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రసాయనిక రంగులు, పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలను నివారించి మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించాలని సూచించారు.
పండుగ వేడుకలను పరస్పర సహకారంతో, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా నిర్వహించి నగరంలో సోదరభావం, ఐక్యతను చాటాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెడతాం. సోమాచారి.

జవహర్ నగర్ సెప్టెంబర్ 13: (వార్త ప్రతినిధి)



మల్కాజ్గిరి నగరపాలక సంస్థ కీసర సర్కిల్, జవహర్ నగర్ బీసీ ఐక్యవేదిక కార్యాలయంలో ఆదివారం రోజున జవహర్ నగర్ బీసీ ఐక్యవేదిక సమావేశం ఆ సంఘ అధ్యక్షుడు మారోజు సోమచారి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం బీసీ ఐక్య వేదిక జవహర్ నగర్ అధ్యక్షులు మారోజు సోమాచారి మాట్లాడుతూ బీసీల అందరం ఐక్యంతో ఉండి బీసీల ఆత్మగౌరవ ప్రతిక అయినా. సామాజిక విప్లవకారుడు బీసీ ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జంట విగ్రహాలను జవహర్ నగర్ లో అతి తొందరలో ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెడతామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు,ఈ సమావేశంలో హాజరైన బిసి ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కొండల్ ముదిరాజ్, పిన్నోజు సుధాకర్ ఆచారి, ప్రధాన కార్యదర్శి శనిగారం నరసింహ,ఉపాధ్యక్షులు గొడుగు వేణు, బండ కింది ప్రసాద్ గౌడ్ ,రాజు యాదవ్, మారోజు రమేష్ బాబు, కర్నే సురేందర్, కార్యదర్శులు రాం బ్రహ్మాచారి, పుల్లయ్య చారి, వల్లపు మల్లేష్ వడ్డెర, దుర్గేష్, గాలయ్య చారి, విశ్వబ్రాహ్మణ సీనియర్ నాయకులు సదానంద చారి, ఆదర్శ్ నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామర్ చారి,నవీన్ చారి, విశ్వకర్మ హక్కుల సాధన సమితి, వడ్ల యాదగిరి చారి, దిగో జు బ్రహ్మాచారి,కోశాధికారి యాదగిరి చారి, నాగరాజు చారి, భైరవ చారి, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు

## మధుయాష్కీ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి

- ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ ) నూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన మధుయాష్కీ గౌడ్ ని అభినందించిన కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):**



ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ ) నూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన



మధుయాష్కీ గౌడ్‌ను మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయనకు అభినందనలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ విభాగం అభివృద్ధికి ఆయన నాయకత్వం మరింత దోహదపడాలని వారు పేర్కొన్నారు.

## కనక దుర్గమ్మ అమ్మవారి కిరీటాన్ని దోచుకెళ్లిన దొంగలు.

**మనోహరాబాద్ సెప్టెంబర్ 13 మన మీ వార్త ప్రతినిధి :** మండల పరిధిలోని దండుపల్లి గ్రామంలో వెలిసిన కనుకదుర్గమ్మ దేవాలయంలో శనివారం రాత్రి గుడి మూసివేసిన పూజారి ఎప్పటిలాగే ఆదివారం ఉదయం ఆలయానికి వచ్చి చూసేసరికి ఆలయ తాళాలు పగలగొట్టి నట్లు గమనించి పూజారి



గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు పూజారి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ సుభాష్ గౌడ్ పూజారి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆలయంలో అమ్మవారి పైన అర్ధతులం బంగారు మంగళసూత్రం 16 తులాల వెండి కిరీటం రెండు తులాల వెండి ముక్కుపుడక చోరీ జరిగినట్లు గుర్తించిన పూజారి ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించినట్లు తెలిపారు దొంగిలించిన ఆభరణాల విలువ సుమారు 14 600 వరకు ఉంటుందని స్థలానికి చేరుకున్న ఎస్సై సుభాష్ గౌడ్ కు తెలపడంతో తన సిబ్బందితో జరిగిన తీరును పరిశీలించి గ్రామస్తులు పూజారి నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

## ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు

- మట్టి గణపతిని పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం..
- మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 13 (మన మీ వార్త) :** విఘ్నాలకు అధిపతి అయిన శ్రీ విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షిస్తూ వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలు, ఐక్యత, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.

ఆ వినాయకుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లోని విఘ్నాలన్నీ తొలగిపోవాలని ఆయన ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను పూజిస్తూ వినాయక చవితిని మరింత ఉత్సాహంగా జరుపుకోవాలని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు.

## మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పెట్టి కేసు

- పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం -ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి





**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 13 (మన మీ వార్త) :** చెంగిచెర్ల చెరువు కట్ట వద్ద ఆదివారం సాయంత్రం మద్యం సేవిస్తున్నటువంటి ముగ్గురు వ్యక్తులను గమనించి వారిపై పెట్టి కేసులు వేయడం జరిగింది. అంతేకాకుండా ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు బైక్ రేసింగ్ గాని పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడం కానీ బెట్టింగ్ కార్యక్రమాలు వంటి వాటికి పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది అని ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి తెలిపినారు.

## కోడలు పై దాడి చేసి కాలు ఇరగొట్టిన అత్త, ఆడపడుచు

- భర్త మనీష్ నాయక్ మంచివాడే.. మా కాపురాన్ని విడదీస్తున్నారని భార్య రజిత అత్త ఆడపడుచు పై ఆరోపణ
- రజిత కు న్యాయం జరిగే వరకు మేము అండగా ఉంటాం.. సేవాలాల్ బంజారా మహిళా సంఘం



**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 13 (మన మీ వార్త):** కోడలు పై అత్త దాడి చేసి కోడలు ఎడమ కాలు విరగొట్టిన సంఘటన మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారంగా తన భర్త మనీష్ నాయక్ మంచివాడేనని, అయితే అత్త, ఆడపడుచు కలిసి తన కాపురాన్ని విడదీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన భార్య రజిత ఆరోపించారు. అత్త, ఆడపడుచు కలిసి తనపై దాడి చేసి కొట్టడంతో పాటు, తన ఎడమ కాలు ను ఇరగకొట్టారని ఆమె వాపోయారు. అంతేకాకుండా ఇంటి నుంచి వెళ్లిపోవాలని చెప్పి వేధిస్తున్నారని ఆరోపించారు.

తన భర్తతో కలిసి సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నానని రజిత తెలిపారు. అయితే కుటుంబ సభ్యుల జోక్యం కారణంగా తమ దాంపత్య జీవితంలో సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రజిత తరపున సేవాలాల్ బంజారా మహిళా సంఘాల ప్రతినిధులు స్పందిస్తూ.. దంపతుల కాపురాన్ని విడదీయకుండా, సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రజితపై జరిగిన దాడిపై విచారణ జరిపి ఆమె కు న్యాయం జరిగే వరకు మేము పోరాడుతామని,మనీష్ నాయక్, రజిత దంపతులు కలిసి జీవించేలా కుటుంబ పెద్దలు, సంబంధిత పోలీస్ అధికారులు చొరవ తీసుకోవాలని మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.

## దిష్టిబొమ్మల దగ్ధాన్ని ఖండించిన బీఆర్ఎస్ నాయకులు



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (13):

తమ పార్టీ నాయకులు,ఎమ్మెల్యే సునీతా రెడ్డి,మాజీ మంత్రి హరీశ్‌రావు,మాజీ మంత్రి కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను శివ్వంపేట కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ అన్నారు. ఆదివారం దొంతి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు, నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే ఉండాలని, వ్యక్తిగత దూషణలకు, దిష్టిబొమ్మల దగ్ధానికి దూరంగా ఉండాలని సూచించారు.

ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయాలని ప్రయత్నించడం సరికాదని రమణ గౌడ్ అన్నారు.ప్రజా సమస్యలపై తమ పార్టీ నాయకులు నిరంతరం పోరాటం కొనసాగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,రాహుల్, నాగేశ్వరరావు,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (13):



మండల పరిధిలోని దొంతి గ్రామంలో ఆదివారం వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణరహిత వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ పాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోయిల క్రాంతి ఆధ్వర్యంలో ధర్నా

పరకాల ప్రతినిధి వాన మీ వార్త

- భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం రాజకీయ కక్షలు కాదు , ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.
- అశాంతి కాదు అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- అవమానం కాదు ప్రతి వర్గానికి గౌరవమే కాంగ్రెస్ విధానం
- బీఆర్ఎస్ రాజకీయ కుట్రలకు ప్రజాస్వామ్య పద్ధతిలో దీటైన సమాధానం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,భూపాలపల్లి శాసనసభ్యులు, భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత గౌరవ గండ్ర సత్యనారాయణ రావు , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిరి శివ చరణ్ రెడ్డి భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ పాణి ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోయిల క్రాంతి ఆధ్వర్యంలో పరకాల భూపాలపల్లి రహదారిపై ఇందిరా గాంధీ కూడలి వద్ద ధర్నా-- నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్రంలో ప్రజా సమస్యలపై చర్చిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్న వేళ, బి ఆర్ ఎస్ నాయకులు రాజకీయంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు అసెంబ్లీని వేదికగా చేసుకుని అనవసర రాద్ధాంతానికి పాల్పడుతున్నారని,ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై మరింత ఎక్కువగా ఉంటుందని, సభా నియమాలను ఉల్లంఘిస్తూ వ్యవహరించడం, స్పీకర్ పదవిని అవమానించే విధంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పున్నం రవి పేర్కొన్నారు.

అదేవిధంగా, రాజకీయ విమర్శలు వ్యక్తిగత దూషణల స్థాయికి చేరడం, ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఘర్షణాత్మక రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వడం బీఆర్ఎస్ రాజకీయ వైఖరిని ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తోందని ముఖ్యంగా బి.ఆర్.ఎస్ పార్టీ దళితుల పై వ్యతిరేక అవమాన చర్యలను దళిత సంబంధిత వర్గాలు సమగ్రంగా స్పందించాలని,సామాజిక వివక్షకు తావులేని సమాజ నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ,బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించకుండా రాజకీయ ఉద్రిక్తతలకు కారణమయ్యే విధానాలను విడనాడాలని

ఈ సందర్భంగా భూపాలపల్లి--పరకాల ప్రధాన రహదారిపై రేగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని నినదించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి రేగొండ మండల యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షులు పున్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ రేగొండ మండల ప్రధాన కార్యదర్శి కొండమల్ల అనిల్, ముదమళ్ళ నరేష్ రేగొండ మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ మొలుగూరి శ్రీను(డి ఓన), రేగొండ టౌన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామల సురేందర్, బోయిన తిరుపతి జగ్గయ్య పల్లె గ్రామ యూత్, కాంగ్రెస్ అధ్యక్షులు, దమ్మన్నపేట గ్రామ యూత్ అధ్యక్షులు ఐలి మధుకర్, నారాయణపూర్ గ్రామ యూత్ అధ్యక్షులు గణపాక కోటి, రంగేపల్లి గ్రామం ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ బొచ్చు నవీన్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# 40 జట్ల మధ్య హోరాహోరీ పోరు..
# ఖో-ఖోలో శ్రీనిధి గ్లోబల్ స్కూల్‌కు రన్నర్స్‌అప్ ఘనత

- కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 పోటీల్లో రన్నర్స్‌అప్‌గా నిలిచిన విద్యార్థులు

మీ వార్త / కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 ఖో-ఖో పోటీల్లో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బాచుపల్లి సమీపంలోని సూర్య గ్లోబల్ స్కూల్ వేదికగా జరిగిన ఈ పోటీల్లో సుమారు 40 జట్లు పాల్గొనగా, శ్రీనిధి గ్లోబల్ స్కూల్ జట్టు ప్రతి మ్యాచ్‌లోనూ అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శిస్తూ ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చింది.

విద్యార్థులు వేగం, సమన్వయం, వ్యూహం, క్రమశిక్షణతో ఆడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో చివరి వరకు పట్టుదలతో పోరాడి రన్నర్స్‌అప్‌గా నిలిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. విద్యార్థులు సాధించిన ఈ విజయంపై శ్రీనిధి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ కోమలాదేవి విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నిరంతరం శిక్షణ అందిస్తున్న కోచ్ శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ శ్రీకాంత్ పర్యవేక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేస్తూ పోటీలకు





సిద్ధమయ్యారని యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల కృషి, జట్టు సమన్వయం, పట్టుదల, కోచ్ మార్గదర్శకత్వం ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొంది. విద్యార్థులతో పాటు కోచ్ శ్రీకాంత్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని జోనల్, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించింది.

## చామన్ పల్లి రామాలయం మందిరాన్ని సందర్శించిన యాంకర్ రమ్యకృష్ణ అలియాస్ రాములమ్మ

లక్ష్మన్ చందా, సెప్టెంబర్ 13(మన మీ వార్త న్యూస్)





మండలంలోని ఆదివారం రోజున చామన్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీ రామాలయ మందిరాన్ని సందర్శించిన యాంకర్ రమ్యకృష్ణ అలియాస్ రాములమ్మ మరియు వారిని సర్పంచ్ అయిట్ల లక్ష్మీ సుదర్శన్ చామన్ పల్లి గ్రామ ప్రజలు సన్మానం చేయడం జరిగింది. ఇందులో స్థానిక సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ ఉప సర్పంచ్ గంగారెడ్డి వీడీసీ సభ్యులు మరియు టెంపుల్ పూజారి మధు పాల్గొనడం జరిగింది.

## సాంప్రదాయ" ఫ్యామిలీ రెస్టారెంట్ ఓపెనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్

పరకాల ప్రతినిధి మన మీ వార్త



పరకాల పట్టణ మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కొక్కిరాల దీప్తి-రాకేష్ రావు గార్లు ఈరోజు పరకాల లో నూతనంగా సాంప్రదాయ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగింది.వారి ఆహ్వానం మేరకు అట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ గారు. మున్సిపల్ కౌన్సిలర్స్ కొయ్యాడ శ్రీనివాస్,బండి శ్రీధర్,గూడెల్లి సదన్న,అల్లె దశరథం,సుధమల్ల రమేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్,సమన్వయ కమిటీ సభ్యులు బొచ్చు సాల్మన్,బొచ్చు జాన్సన్,చందుపట్ల రాఘవరెడ్డి, శ్యామ్ గార్లతో పాటుగా లడే శ్రీకాంత్, ఎండి ఆలీ తదితరులు పాల్గొన్నారులి

## డబుల్ లైన్ బైపాస్ రోడ్డు, అండర్ డ్రైనేజ్ సిసి రోడ్ నిధులు మంజూరు పై కాంగ్రెస్ నాయకుల హర్షం

లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 13(మన మీ వార్త)



మండలంలోని వద్యాల్ గ్రామంలో డబుల్ లైన్ రోడ్ మరియు అండర్ డ్రైనేజ్ సిసి రోడ్డు మరియు బైపాస్ రోడ్డు మరియు లక్ష్మణ్ చందా హెడ్ క్వార్టర్లో డబుల్ లైన్ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు 10 కోట్ల 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. మరియు టెండర్ కాల్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు బొజ్జు పటేల్ కి మరియు నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు కి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ ఏఎంసి చైర్మన్ సోమా భీమా రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొంద్రు రామిరెడ్డి, లక్ష్మణ్ చందా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంద్ర నరేష్ రెడ్డి, వద్యాల్ గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్. రాచాపూర్ సర్పంచ్. బూసి ముత్యం, కనకాపూర్ సర్పంచ్ సంఘం రాజ్యలక్ష్మి రాజు, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్. మాజీ సర్పంచులు. ప్రతాప్ రెడ్డి నారాయణ,గంగాధర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతా రెడ్డి,మోహన్, రవి రెడ్డి,గ్రామ ప్రజలు మండల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.నిధులు మంజూరు చేయించిన శ్రీహర్ రావు కి కాంగ్రెస్ ప్రభుత్వానికి లక్ష్మణ్ చందా మండల ప్రజలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## జూనియర్లు జయహో.. పసిడితో గర్జించిన అబ్బాయిలు, అమ్మాయిలు..!

ఏహెచ్ఎఫ్ జూనియర్ ఆసియా కప్‌లో భారత్ పంజా విసిరింది. టాప్ గేర్‌లో ఆడిన టీమిండియా ఏకంగా రెండు విభాగాల్లోనూ పసిడితో మెరిసింది. ఆదివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాపై అబ్బాయిల జట్టు జయభేరి మోగించగా.. ఉత్కంఠ పోరులో చైనాకు చెక్ పెట్టారు అమ్మాయిలు. దాంతో.. స్వల్ప వ్యవధిలోనే పోడియం మీద మువ్వన్నెల జెండా రెండుసార్లు రెపరెపలాడింది. అంతేకాదు ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తును సొంతం చేసుకుంది. హాకీలో సీనియర్ జట్లు విఫలమైనా.. జూనియర్ టీమ్ మాత్రం పసిడి పతకం కొల్లగొట్టింది. ఆసియా కప్‌లో పురుషుల, మహిళల జట్లు అద్భుత విజయంతో స్వర్ణం సాధించాయి. ఆదివారం టైటిల్ పోరులో అబ్బాయిల బృందం చేతిలో దక్షిణ కొరియా కంగుతినగా.. అమ్మాయిల ధాటికి చైనా తోకముడిచింది. కొరియాతో ఫైనల్లో 4-1తో విజయం సాధించింది పురుషుల జట్టు. ఆట మొదలైన 9వ నిమిషంలోనే అజీత్ యాదవ్ గోల్ చేయగా.. అన్మోల్ ఎక్కా 13వ నిమిషంలో, ప్రభ్‌దీప్ సింగ్ గోల్‌తో తొలి అర్ధ భాగంలోనే భారత్ పైచేయి సాధించింది. రెండో అర్ధ భాగంలో కొరియా ఖాతా తెరిచినా అశూ మౌర్యలు చెరొక గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందింది. తద్వారా ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తు పట్టేసింది. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో

టైటిల్ పోరులో అమ్మాయిల జట్టు సైతం గొప్పగా ఆడి చైనాను నిలువరించింది. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని అడ్డుకున్న టీమిండియా 1-0తో గోల్డ్ మెడల్ కొల్లగొట్టింది. ఈ విజయంతో ఐదో ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ పోటీలకు అర్హత సాధించింది.

# ఓనం వేడుకల్లో ముఖ్య అతిథిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు





కూకట్పల్లి సెప్టెంబర్ 13 మన మీ వార్త:ం

ఓనం పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నవోదయ మలయాళీస్ కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనం వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణాన్ని వివిధ రకాల రంగురంగుల పువ్వులతో అద్భుతంగా అలంకరించి, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం ముఖ్య అతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓనం పండుగ కేరళ సంస్కృతి, సంప్రదాయాలు, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన ప్రజలందరూ పరస్పర గౌరవం, ఆత్మీయతతో కలిసి మెలిసి ఉండటమే భారతీయ సంస్కృతికి గొప్పతనమని పేర్కొన్నారు. ఓనం వేడుకలను ఇంత అందంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన నిర్వాహకులను వారు అభినందించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓనం వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# వాణిజ్య భవన్ సెంటర్ ను ఆర్.డి.ఆర్. చౌరస్తాగా నామకరణం చేయాలి సాత్విక్ రెడ్డి

మీ వార్త సెప్టెంబర్ 13 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, ప్రజా సేవకు విశేషంగా కృషి చేసిన దివంగత శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సేవలను చిరస్మరణీయంగా నిలిపేందుకు జిల్లా కేంద్రంలోని నడి మధ్యన ఉన్న వాణిజ్య భవన్ సెంటర్ పేరును "ఆర్.డి.ఆర్. చౌరస్తా"గా నామకరణం చేయాలని సాత్విక్ రెడ్డి సాదరంగా కోరారు. సూర్యాపేట అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అందించిన సేవలు నేటి తరానికే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిదాయకమన్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవ వంటి రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయన పేరును చౌరస్తాకు



పెట్టడం సముచితమైన గౌరవంగా ఉంటుందని తెలిపారు. ఇది కేవలం ఒక చౌరస్తాకు పేరు పెట్టడం మాత్రమే కాకుండా, ఒక ప్రజాసేవకుడి సేవలను శాశ్వతంగా స్మరించుకునే గొప్ప నివాళి అవుతుందని అన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సేవా స్ఫూర్తిని భావితరాలకు అందిస్తూ, ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా "ఆర్.డి.ఆర్. చౌరస్తా"గా నామకరణం చేయాలని సాత్విక్ రెడ్డి కోరారు.ఇట్లు,సాత్విక్ రెడ్డి

# గడప గడపనా గణనాథుడు

**– ఊరూరా వినాయక చవితి శోభ.. ఉత్సాహంలో భక్తులు.. పిల్లల సందడి**

కాసిపేట, సెప్టెంబరు 13: (మన మీ వార్త మండల ప్రతినిధి)

భాద్రపద శుద్ధ చతుర్థిని పురస్కరించుకుని సోమవారం నిర్వహించనున్న వినాయక చవితి వేడుకలకు కాసిపేట మండలంలోని పల్లెలు, పట్టణాలు ముస్తాబయ్యాయి. వీధి వీధినా.. వాడ వాడనా గణనాథుడి ప్రతిమలను ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే పలుచోట్ల మండపాలు సిద్ధం కాగా, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఆయా ప్రాంతాలు పండుగ శోభను సంతరించుకున్నాయి.

**మట్టి గణపతుల వైపు మొగ్గు**

పండుగను పురస్కరించుకుని మార్కెట్లలో సందడి నెలకొంది. వివిధ ఆకృతులు, పరిమాణాల్లో గణపతి విగ్రహాలు అందుబాటులో ఉండటంతో భక్తులు తమకు నచ్చిన ప్రతిమలను కొనుగోలు చేస్తున్నారు. పత్రి, పూలు, పండ్లు, పూజా సామగ్రి కొనుగోలుతో మార్కెట్లలో రద్దీ కనిపిస్తోంది. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరగడంతో పలువురు మట్టి గణపతుల ప్రతిమలకే ప్రాధాన్యం ఇస్తున్నారు.

**పిల్లల్లో ప్రత్యేక ఉత్సాహం**

వినాయకుడి ప్రతిమను ఎంపిక చేయడం నుంచి మండపాలను అలంకరించడం వరకు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. తమ కాలనీలు, గ్రామాల్లో స్నేహితులతో కలిసి మండపాల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది.

**విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తం**

వినాయక మండపాల నిర్వాహకులు విద్యుత్ శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ తీసుకుని మాత్రమే విద్యుత్‌ను వినియోగించాలని స్పష్టం చేశారు. నాణ్యమైన, ఐఎస్ఐ గుర్తు ఉన్న విద్యుత్ తీగలను ఉపయోగించాలని, నాసిరకం తీగలు, ప్రమాదకరమైన జాయింట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు సమీపంలో మండపాలు ఏర్పాటు చేయవద్దని తెలిపారు.వర్షం కురిసే సమయంలో తడి విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల్లో విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసే సమయంలో నిపుణుల సహాయం తీసుకోవాలని పేర్కొన్నారు.




**పోలీసుల నిఘా.. భద్రతకు ప్రాధాన్యం**

వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. ముఖ్యమైన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ప్రముఖ మండపాల వద్ద నిఘా ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని పర్యవేక్షించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

**డీజేలకు పరిమితులు**

ఉత్సవాల సందర్భంగా శబ్ద కాలుష్యం లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు వినియోగించవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్ద పరిమితులను పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.

**నిమజ్జనంపైనా ముందస్తు ఏర్పాట్లు**

వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం నిర్వహించే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతిమల నిమజ్జనం సమయంలో పిల్లలు, వృద్ధులు నీటి వనరుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు, సంబంధిత శాఖల సూచనలు పాటించాలని కోరుతున్నారు.భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణ, శాంతిభద్రతలకు ప్రాధాన్యమిస్తూ వినాయక చవితి వేడుకలను ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు, నిర్వాహకులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బీరంగూడ మజిల్ టెక్ జిమ్ లో బలప్రదర్శన.. వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్




పటాన్ చేరు సెప్టెంబర్ 13 మీ వార్త ప్రతినిధి :

**– విజేతలకు షీల్డులు, నగదు బహుమతులు అందజేసిన షికారి రవి..**

సంగారెడ్డి జిల్లా బీరంగూడ డివిజన్ పరిధిలోని మజిల్ టెక్ జిమ్‌లో వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్ ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగా.. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు షీల్డులు, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు షికారి రవి మాట్లాడుతూ.. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. వెయిట్ లిఫ్టింగ్ వంటి క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు భవిష్యత్తులోనూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని రవి సూచించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెంపొందించుకోవడంతో పాటు అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. యువత చెడు




వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సెలక్షన్స్ నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ డబ్ల్యూపీసీ ప్రెసిడెంట్ రేఖ ఇంటూరి, చైర్మన్ కుమారి, హైదరాబాద్ ప్రెసిడెంట్ మజార్ ఖాన్, మేడ్చల్ ప్రెసిడెంట్ సద్దామని సాయి తేజ, వీటీడీ ఫిట్‌నెస్ ఎండీ రెడ్డి సత్య వరప్రసాద్, పవర్ లిఫ్టర్ ఎస్.సత్య,శివ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలను పరామర్శ పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండల కేంద్రం లో మరణించిన గోగుల సౌందర్య మరియు గడ్డం జంపయ్య .దశ దిన కర్మ లో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరువురి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కోటంచ ఆలయ చైర్మన్ ఎన్ ఎస్ ఆర్, మార్కెట్ చైర్మన్ కిష్టయ్య , మాజీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, సీనియర్ నాయకులు ఉమేష్ గౌడ్, మైస బిక్షపతి, ఎడ్ల మల్లారెడ్డి, మనోహర్ రెడ్డీ, కోలేపాక సాంబయ్య,గోగుల అశోక్ రెడ్డీ,కోయిల క్రాంతి, సామల సురేందర్, మేకల రవికుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

కాసిపేట, సెప్టెంబర్ 13: (మన మీ వార్త మండల ప్రతినిధి)




జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న గడ్డి శారదకు విద్యార్థులు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో ఆమెను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఉపాధ్యాయురాలు విద్యార్థుల అభ్యున్నతికి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా విద్యార్థులు కొనియాడారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు

కాసిపేట, సెప్టెంబర్ 13 : (మన మీ వార్త మండల ప్రతినిధి)



మండలంలోని పెద్దనపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి గణపతి ప్రతిమలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొని 'గణపతి బప్పా మోరియా' అంటూ సందడి చేశారు. వినాయక చవితి పర్వదినం విశిష్టత, పర్యావరణ పరిరక్షణలో మట్టి గణపతుల ప్రాధాన్యాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. వేడుకలతో పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినాయకుడి విగ్రహం అందజేసిన ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఉప్పల్, సెప్టెంబర్ 13 ( మన మీ వార్త):



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు వినాయకుడి విగ్రహాన్ని అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి ఆర్యవైశ్య సంఘం నాయకులు ముఖ్యమంత్రిని కలిసి విగ్రహాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిక్కుమళ్ళ సంతోష్ గుప్తా, సెక్రటరీ పాలడుగు సంపత్ కుమార్ గుప్తా, ట్రెజరర్ రేణుకుంట కిరణ్ కుమార్ గుప్తా, సంఘం నాయకులు మాశెట్టి రాఘవేందర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో నూతన కమాన్ నిర్మాణం

పటాన్ చేరు సెప్టెంబర్ 13 మీ వార్త ప్రతినిధి :

**మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం..**





బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీ నుంచి వెంకటేశ్వర స్వామి గుడి గుట్టకు వెళ్లే ప్రధాన రహదారిపై నూతన కమాన్ నిర్మించారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోక అనిరుధ్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన ఈ కమాన్‌ను ఆదివారం మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులు, స్థానికులకు స్వాగత సూచికగా కమాన్ నిలుస్తుందని, ప్రాంత అభివృద్ధికి ఇది ప్రతీకగా ఉంటుందని తెలిపారు. సొంత నిధులతో కమాన్ నిర్మించి స్థానిక అభివృద్ధికి సహకరించిన గోక అనిరుధ్ రెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో బీరంగూడ గుట్ట ఈఓ దేవానందం, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణనాథుల పంపిణీ

మంచిర్యాల సెప్టెంబర్ 13 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )


మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ హరికృష్ణ

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్‌లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి గణనాథులను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుతూ, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం మట్టి గణనాథులను ప్రతిష్ఠించాలని కోరారు. పర్యావరణ హితమైన వినాయక చవితిని జరుపుకోవడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.

## బక్క హేమ్లా తండా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ శంకర్ నాయక్

బక్క హేమ్లా తండా:( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )



బక్కా హేమ్లా తండా గ్రామ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్, అప్కమింగ్ సర్పంచ్ శంకర్ నాయక్ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శంకర్ నాయక్ కోరారు.
-- కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ అప్కమింగ్ సర్పంచ్ శంకర్ నాయక్ బక్కా హేమ్లా తండా.

## 'ఏఐ'ని తగ్గిద్దాం.. టెక్ దిగ్గజాల సంచలన నిర్ణయం




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పరస్పరం పోటీ పడే దిగ్గజ సంస్థల అధినేతలు ఒక కీలక అంశంపై అనూహ్యంగా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అత్యాధునిక ఏఐ మోడళ్ల సామర్థ్యాలను పెంచే వేగాన్ని కొంతకాలం తగ్గించి, భద్రతా చర్యలకు మరింత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై, ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్మాన్, ఎక్స్‌ఏఐ అధినేత ఎలోన్ మస్క్ అభిప్రాయపడ్డారు. మితిమీరిన ఏఐ పురోగతిపై ఆందోళనలను వ్యక్తం చేస్తూ ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై తాజాగా సుదీర్ఘ పదాల వ్యాసాన్ని ప్రచురించారు. ఇందులో ఏఐ అభివృద్ధిని పూర్తిగా నిలిపివేయాలని కాకుండా, అత్యాధునిక మోడళ్ల సామర్థ్యాలు పెరుగుతున్న వేగాన్ని కొంత తగ్గించాలని ఆయన సూచించారు. అలా చేస్తే ఏఐ భద్రత, నియంత్రణ, ప్రమాదాల అంచనా వంటి అంశాలు సాంకేతిక పురోగతికి అనుగుణంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. "ఏఐ మోడళ్ల సామర్థ్యాలను మెరుగుపరిచే వేగాన్ని మనం తగ్గించాలి. పురోగతి అయినా వేగంగానే ఉంటుంది. అయితే మనకు లభించే అదనపు సమయాన్ని తెలివిగా ఉపయోగించుకోవాలి" అనేది అమోడై ప్రధాన వాదన. ఏఐని పూర్తిగా ఆపడం వల్ల దాని ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉందని, అదే సమయంలో ఎలాంటి నియంత్రణలు లేకుండా వేగంగా ముందుకు వెళ్లడం కూడా ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. ఏఐ వ్యవస్థలు తమకంటే మెరుగైన తదుపరి తరం వ్యవస్థల అభివృద్ధికి మరింతగా సహకరించే స్థాయికి చేరుకుంటున్నాయని అమోడై ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల అభివృద్ధి ఇదే వేగంతో కొనసాగితే, వచ్చే 6 నుంచి 12 నెలల్లో తప్పుదోవ పట్టిన ఏఐ ఏజెంట్ల సమూహం ఇంటర్నెట్‌ను తమ చేతుల్లోకి తీసుకోవచ్చని ఆయన హెచ్చరించారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే వందల బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం సంభవించే అవకాశం ఉందని అంచనా వేశారు.

ఈ ఆందోళనలకు ఇటీవల జరిగిన ఒక ఘటన మరింత బలం చేకూర్చింది. జూలైలో ఓపెన్‌ఏఐ సంస్థ నిర్వహించిన అంతర్గత సైబర్‌సెక్యూరిటీ పరీక్షల సమయంలో కొన్ని ఏఐ మోడళ్లు తమను ఇంటర్నెట్ నుంచి వేరు చేయడానికి ఏర్పాటు చేసిన నియంత్రణలను దాటాయి. అనంతరం ఓపెన్‌ఏఐ అంతర్గత పరిశోధనా మౌలిక వసతులతో పాటు 'హగ్గింగ్ ఫేజ్' వ్యవస్థల్లోకి చొరబడ్డాయి.

**స్వతంత్ర నిపుణులకు యాక్సెస్**

ఈ నేపథ్యంలో ఏఐ సంస్థల్లో భద్రతా పరీక్షలను మరింత స్వతంత్రంగా నిర్వహించాలనేది అమోడై ప్రతిపాదనల్లో ఒకటి. ఆంత్రోపిక్ తమ వ్యవస్థలకు ఉద్యోగుల తరహా యాక్సెస్ కల్పిస్తూ థర్డ్‌పార్టీ నిపుణులను అనుమతిస్తామని ప్రకటించింది. వీరు సంస్థ భద్రతా ప్రమాణాలను వాస్తవంగా పాటిస్తుందా లేదా అన్నది స్వతంత్రంగా పరిశీలించనున్నారు. ఈ ప్రతిపాదనకు సామ్ ఆల్ట్మాన్ వెంటనే మద్దతు తెలిపారు. ఓపెన్‌ఏఐ కూడా అదే విధానాన్ని అనుసరిస్తుందని వెల్లడించారు. ఈ అంశంపై మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఇక ఎలాన్ మస్క్ కూడా దీనికి మద్దతు పలుకుతూ అమోడై చేసిన పోస్టును ఉటంకిస్తూ "డారియో చెప్పింది నిజమే" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## టీమిండియాలోకి ఎవరూ ఊహించని ప్లేయర్లు?

ఈ నెలఖారులో వెస్టిండీస్‌తో ప్రారంభం కానున్న వన్డే, టీ20 సిరీస్‌కు భారత జట్లను బీసీసీఐ సెలక్షన్ కమిటీ సోమవారం ప్రకటించే అవకాశముంది. అయితే మహారాష్ట్ర బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుండడంతో అతడి స్థానంలో గైక్వాడ్‌ను ఎంపిక చేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్-వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానుండగా.. అదే సమయంలో భారత మరో జట్టు ఆసియా క్రీడల్లో బిజీగా ఉండనుంది. ఒకే సమయంలో రెండు వేర్వేరు టోర్నీలు జరుగుతుండటంతో జట్ల ఎంపిక సెలక్టర్లకు పెద్ద సవాలుగా మారింది.

# వనపర్తి పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా బత్తిని మధుసూదన్

- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి,ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం
- నూతన పట్టణ అధ్యక్షుడికి నాయకుల శుభాకాంక్షలు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 13 మీ వార్త




వనపర్తి టౌన్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షుడిగా బత్తిని మధుసూదన్ నియమితులయ్యారు. వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన పట్టణ అధ్యక్షుడికి నియామక పత్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అందజేశారు.పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం,బత్తిని మధుసూదన్‌కు పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని నాయకులు సూచించారు.ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా,నూతన అధ్యక్షుడు మధుసూదన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు,ఈ సందర్భంగా బత్తిని మధుసూదన్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని, నాయకులు--కార్యకర్తల సమన్వయంతో పట్టణంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుబ్బిరెడ్డి వెంకట్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాషెట్టి శ్రీనివాసులు, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ యాదవ్, 26వ వార్డు కౌన్సిలర్ విజయ్, యువమోర్చా అధ్యక్షులు అరవింద్, 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోపీనాథ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్, ఐటీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు...


భారతీయ జనతా పార్టీ
వనపర్తి జిల్లా
దుప్పల్లి నారాయణ
జిల్లా అధ్యక్షులు
తేది: 13.09.2026
నియామక పత్రం
[illegible]
డి.నారాయణ

# ఫలితాలు కనిపించాలి!




బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థల విషయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. బ్రిక్స్ లాజిస్టిక్స్ సప్లై చైన్ కోఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా సరఫరా వ్యవస్థలను మరింత నమ్మకంగా, బలంగా మార్చుకోవచ్చని తెలిపారు. కీలక ఖనిజాలు ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవిగా మారుతున్నాయని అన్నారు. ఇంధన భద్రతతో పాటు తక్కువ కాలుష్యంతో కూడిన సాంకేతికతల అభివృద్ధిలో వీటి పాత్ర కీలకమని చెప్పారు. వనరులు ఉన్న దేశాల హక్కులను గౌరవిస్తూ సరఫరా వ్యవస్థలను నమ్మకంగా, వైవిధ్యంగా, స్థిరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**టెక్నాలజీ విషయంలో అందరికీ అవకాశం!**

టెక్నాలజీ, కీలక ఖనిజాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం బ్రిక్స్ దేశాల ఉమ్మడి అభివృద్ధికి అడ్డంకిగా మారే అవకాశం ఉందని మోదీ హెచ్చరించారు. సాంకేతికతను అందిపుచ్చుకునే విషయంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని అన్నారు. ఇదే సమయంలో కొత్త ఆవిష్కరణలకు బ్రిక్స్ ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్ ద్వారా స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఆలోచనలు, పెద్ద స్థాయిలో అమలు చేయగల పరిష్కారాలను ప్రోత్సహించేందుకు బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలోనూ టెక్నాలజీని మరింత సమర్థంగా ఉపయోగించుకునేలా బ్రిక్స్ నెట్‌వర్క్ ఆన్ డిజిటల్ అగ్రికల్చర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ తెలిపారు. కృత్రిమ మేధ, భౌగోళిక సాంకేతికత, డిజిటల్ మౌలిక వసతులను రైతుల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడమే దీని లక్ష్యమన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో బ్రిక్స్‌పై నమ్మకం పెరుగుతోందని మోదీ చెప్పారు. ఆయా దేశాల గొంతుకను వినడం, వారి అనుభవాలను గౌరవించడం, వారికోసం మాత్రమే కాకుండా వారితో కలిసి పరిష్కారాలను రూపొందించడం వల్లే ఈ నమ్మకం పెరిగిందన్నారు.

**బ్రిక్స్ బలం వైవిధ్యంలోనే!**

వేర్వేరు దేశాలు, వేర్వేరు పరిస్థితులు ఉన్నప్పటికీ సహకారంతో ముందుకు సాగడమే బ్రిక్స్ ప్రత్యేకత అని ప్రధాని అన్నారు. వైవిధ్యమే తమ బలం అని పేర్కొన్నారు. ఈ సహకారం మానవాళికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొన్న దేశాల నేతలు, ప్రతినిధులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వారి సూచనలు, ఆలోచనలు బ్రిక్స్ సహకారానికి మరింత బలం చేకూర్చాయని అన్నారు. తదుపరి బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న చైనాకు శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సదస్సును విజయవంతం చేసిన అన్ని దేశాల బృందాలను అభినందించారు. దిల్లీ డిక్లరేషన్‌తో బ్రిక్స్ మరింత విస్తృతంగా, బలమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని మోదీ స్పష్టం చేశారు.

# మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాకిస్థాన్ భూభాగంలోకి చొరబడి మరీ సమాధానం చెప్పే ప్రధాని భారత్‌కు ఉంటారని ఎవరూ ఊహించలేదని అమిత్ షా అన్నారు. సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ లేదా 'ఆపరేషన్ సిందూర్', ఇలా ఏది తీసుకున్నా, భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన చేయడానికి కూడా శత్రువులు వెన్నులో భయం పుట్టేలా చేసే రక్షణ విధానాన్ని నరేంద్ర మోదీ రూపొందించారని అన్నారు. రామ జన్మభూమి ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, కేదార్‌నాథ్ పునరుద్ధరణ లేదా 'మహాకాల్ లోక్' నిర్మాణం వంటివి, ఏళ్ల తరబడి ఎవరూ మాట్లాడటానికి కూడా సాహసించని ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని, 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో అన్ని దేశాల కంటే ముందుంటుందనే బలమైన విశ్వాసాన్ని ప్రజలకు కలిగించారని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. 2014లో భారత్? 'ఫ్రాజైల్ ఫైవ్' (బలహీనమైన ఐదు దేశాలు) జాబితాలో ఉండగా, నేడు అగ్రశ్రేణి కలిగిన ఐదు దేశాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలతో భారత్?కు ఉన్న రత్నాలు, ఆభరణాల వ్యాపార సంబంధాలకు దాదాపు 6,000 సంవత్సరాల నాటి సుదీర్ఘమైన చరిత్ర ఉందని షా పేర్కొన్నారు. ఆదివారం ముంబయిలో జరిగిన 52వ ఇండియా జెమ్ అండ్? జ్యువెలరీ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న షా ఈ మేరకు ప్రసంగించారు. "ల్యాబ్ గ్రోన్ డైమండ్ల(కృత్రిమ వజ్రాలు) వ్యవస్థపై భారతీయులకు పట్టు ఉండాలి. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలు మన వద్ద ఉన్నాయి. పరిమాణం పరంగా చూస్తే, ల్యాబ్-గ్రోన్ డైమండ్ల మార్కెట్ ప్రస్తుత వజ్రాల మార్కెట్ కంటే దాదాపు 50 రెట్లు విస్తరించే అవకాశం ఉంది. కాబట్టి ఇది మన దేశానికి ఒక గొప్ప అవకాశం అని చెప్పవచ్చు. వీటన్నింటికీ మించి దేశాన్ని ముందుకు నడిపించేందుకు సమర్థులైన పారిశ్రామికవేత్తలు మన దేశంలో ఉన్నారు. వజ్రాలను తయారు చేసే యంత్రాల ఉత్పత్తి నుంచి, ఆభరణాల రూపకల్పన, బ్రాండ్‌లను అభివృద్ధి చేయడం, ప్రపంచ వ్యాప్తంగా భారతీయ కంపెనీల షోరూమ్‌లను తెరవడం వరకు ప్రతి ఒక్క అడుగు భారతీయ హస్తాల్లోనే ఉండాలి."




**'డీకాలనైజేషన్ అంటే గతాన్ని తుడిచిపెట్టడం కాదు'**

డీకాలనైజేషన్ అంటే కేవలం గతాన్ని తుడిచిపెట్టడం మాత్రమే కాదని, సత్యాన్ని భారతీయ కోణంలో ప్రామాణికంగా అందించడమేనని అమిత్ షా స్పష్టం చేశారు. దేశ చరిత్ర, సంప్రదాయాలు, భాషలు, పురావస్తు గ్రంథాలను కాపాడుకోవాలని, అలాగే వాటిని ప్రజల చెంతకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ వారు జ్ఞానాన్ని, అధికారాన్ని ఒకదానితో ఒకటి ముడిపెట్టారని, ఆ ఫ్రేమ్‌వర్క్ నుంచి జ్ఞానాన్ని విముక్తం చేయడమే ఇప్పుడు మన ముందున్న కర్తవ్యమని షా వ్యాఖ్యానించారు. ఒక దేశం ఎంత శక్తిమంతమైనదైనప్పటికీ, అది తన జ్ఞాపకాలు, చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతి, భాషల, పురాతన గ్రంథాలను కాపాడుకోవడంలో విఫలమైతే ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. ఆదివారం, ముంబయిలోని ఆసియాటిక్ సొసైటీలో 'గణేశ్? జ్ఞానార్థి' ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. "నిజమైన జ్ఞానం ఎన్నడూ ఒక సిద్ధాంతానికి బందీ కాకూడదు. దాన్ని ఏ విధంగానైనా బంధిస్తే, అసలు జ్ఞానానికున్న అర్థాన్నే మార్చినట్లు అవుతుంది. కాబట్టి జ్ఞానం, దాని ప్రకటన స్వేచ్ఛగా, నిరభ్యంతరంగా ఉండాలి. చాలా కాలంగా భారతీయ జ్ఞానాన్ని వలసవాద దృక్పథంతోనే వివరించారు. ఫలితంగా భారతీయుల్లో ఒక రకమైన ఆత్మన్యూనతా భావం ఏర్పడింది. ఆసియాటిక్ సొసైటీ వంటి సంస్థలు ఈ జ్ఞానాన్ని పరిరక్షించి దేశం, ప్రపంచ శ్రేయస్సు కోసం ఉపయోగించడానికి సహాయపడతాయి." ఈ సందర్భంగా, బీజేపీ నాయకుడు వినయ్ సహస్రబుద్ధే నేతృత్వంలోని 'ఆసియాటిక్ సొసైటీ' నూతన కమిటీకి షా ఒక సూచన చేశారు. సంస్థ వద్ద ఉన్న విస్తారమైన సమాచార భాండాగారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. అలాగే, భారతీయ కోణంలో చారిత్రక పరిశోధనలు సాగించేందుకు వారిని ఈ సంస్థకు ఆహ్వానించాలని సూచించారు. రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన ఈ సొసైటీలోని గ్రంథాలు, పత్రాలను డిజిటలైజ్ చేసి, దేశంలోని ఇతర గ్రంథాలయాలతో ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంచుకోవాలని పిలుపునిచ్చారు. భారతీయ వారసత్వాన్ని పరిరక్షించే సంస్థలు, గ్రంథాలను అనుసంధానించే ఒక ఉమ్మడి వేదికను సృష్టించాలని, దానికి ఆసియాటిక్ సొసైటీ ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన ప్రతిపాదించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లోని ఇళ్లలో ఉన్న తాళపత్ర గ్రంథాలు, పూర్వీకుల శాస్త్రాలను గుర్తించి, వాటిని జ్ఞాన్ భారతం జాతీయ తాళపత్ర గ్రంథ మిషన్ పరిధిలోకి తీసుకురావాలని షా నొక్కి చెప్పారు. భారత ఆర్థిక, వ్యూహాత్మక పురోగతిని సుసంపన్నం చేసే జ్ఞానం తాళపత్ర గ్రంథాల్లో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మహాభారతం, జైన కల్పసూత్రం, బౌద్ధ గ్రంథాల సచిత్ర ప్రతులతో సహా ఆసియాటిక్ సొసైటీ వద్ద ఉన్న విస్తారమైన సేకరణలు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు, పరిశోధకులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. తాను కేవలం కేంద్ర హోం మంత్రిగా మాత్రమే కాకుండా, వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న భారతీయ జ్ఞాన సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లే ఉద్యమంలో ఒక భాగస్వామిగా ఈ సొసైటీకి వచ్చానని షా పేర్కొన్నారు.




printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512